VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

విశాలాంధ్ర

#0322౮

సంపుటి 20 సంచిక 92 | విజయవాడ 9-7-1970 గురువారం | 6 పేజీలు 12 పై.

మేయరును ఘెరావ్‌చేసిన కౌన్సిలర్లు

నాగపూర్, జూలై 7

నాగపూర్ మేయరు శ్రీ యస్. యం. మషారం, డిప్యూటీ మేయరు శ్రీ ఫణిదీప్‌లను 32 మంది వామపక్ష కౌన్సిలర్లు రెండుగంటలపాటు ఘెరావ్ చేశారు. తమ డిమాండ్లకు సంబంధించిన హామీలు యివ్వాలని వారు ఘెరావ్ చేశారు.

రాష్ట్రవ్యాపితంగా భూ ఆక్రమణ పోరాటం

తోడ్పడవలసిందిగా అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

హైదరాబాద్, జూలై 8

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాష్ట్రాల కంటే అధికంగా భూగరిష్ఠ పరిమితిని 324 ఎకరాలకు నిర్ణయించటం వల్ల భూసంస్కరణలు హాస్యాస్పదంగా తయారైనాయి, ప్రతి ఒక్కరూ ఒక కుటుంబం అని నిర్వచించటంవల్ల భూసంస్కరణల చట్టంవల్ల ప్రయోజనం లేకుండా పోయింది. అందువల్ల రాష్ట్రవ్యాపితంగా ప్రారంభించనున్న భూపోరాటాన్ని బలపరచవలసిందిగా ఈ నెల 3 నుండి 5 వ తేదీ వరకు ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి, వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, ప్రజా సంఘాలకు, కాంగ్రెసులోని ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేసింది.

భూ సంస్కరణల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన ఘటనలను ఉటంకిస్తూ భూముల ఆక్రమణ కార్యక్రమంపై ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి చేసిన తీర్మానం పూర్తిపాఠం ఈ క్రిందివిధంగా వుంది:

క్లిష్ట ఆహారసమస్య

స్వాతంత్ర్యం వచ్చి 23 సంవత్సరాలైనా ఈనాటికీ మనదేశంలో ఆహారసమస్య పరిష్కారంకాలేదు. అమెరికానుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సిన దుర్గతి పట్టినది. దేశంలో బదాయులుగా పడివున్న కోట్లకొలది ప్రభుత్వ బంజర్లు వ్యవసాయ కార్మికులకు, పేదరైతాంగానికి పంపకం చేయక పోవడమూ, సరైన భూసంస్కరణలు అమలు జరపక పోవటం - ఈ దుస్థితికి మూలకారణమన్న సంగతి ప్రజలు గుర్తిస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు భూస్వామ్య అనుకూల విధానాలు అవలంబిస్తూ, గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని సాగిస్తున్నవి. కేరళ రాష్ట్రములో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఏర్పడిన అచ్యుతమీనన్ ప్రభుత్వము జయప్రదంగా ఈ భూ సమస్యను పరిష్కరించినది. కాని యితర అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఘోరంగా విఫలమైనాయి. ఇందువలన గ్రామీణ ప్రాంతంలో తీవ్రమైన పోరాటాలు సాగుతున్నాయి. వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం, గిరిజనులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు.

ఈ ఆందోళన తీవ్రత గమనించిన కాంగ్రెసుప్రభుత్వాలు తక్షణం భూసమస్యను పరిష్కారం చేయాలని ప్రతిజ్ఞా ప్రకటనలు, తీర్మానాలు చేస్తున్నారు. కాని ఆచరణలో యింతవరకు ఈ విషయమై జరిగినది అతి స్వల్పము.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం: మంత్రుల ద్వంద్వ విధానం

గత సంవత్సరం బంజరు ఆక్రమణ ఉద్యమ తీవ్రతవలన ప్రభుత్వము కొన్ని భూములు పంపకము చేయక తప్పినది కాదు. కానిఫారెస్టు బంజర్లు, భూస్వాముల క్రిందనున్న బంజర్లు, యితర బంజర్ల విషయములో రాష్ట్ర ప్రభుత్వము ఘోరంగా విఫలమైనది. భూస్వాములను బంజరు భూముల నుండి వెంటనే తొలగిస్తామని, [illegible] కొన్ని క్రమంలో ప్రభుత్వము ప్రకటించినప్పటికీ వీరిని తొలగించలేదు. పైగా అనేకమంది భూస్వాములు పేదలను భూముల నుండి వెళ్ళగొడుతున్నారు. దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. ఈ భూస్వాములకు ప్రభుత్వము వత్తాసుగా వస్తున్నది. ప్రభుత్వములో నున్న కొంతమంది మంత్రులు, మంత్రుల బంధువులు, కొంతమంది పెద్ద అధికారులు వందల, వేలకొలది ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. దొంగ పట్టాలను, రికార్డులను తమకున్న పలుకుబడిని వినియోగించుకొని సృష్టిస్తున్నారు. ఉదాహరణకు వల్లపల్లి జమీందారు 3 వేల ఎకరాల ప్రభుత్వ లంక భూములను అనుభవిస్తున్నాడు. మంత్రి పుష్షోత్తమరెడ్డి వేదం అధీనములోని 500 ఎకరాల బంజరును కాజేసి దొంగ రికార్డులు సృష్టించుకొంటున్నాడు. ఇలాంటి వారి చర్యలను ప్రభుత్వం బాహాటంగా బలపరుస్తున్నది.

సాగుకులాయకైన లక్షల యకరాల ఫారెస్టు బంజర్లున్నప్పటికీ, వీటిని విడగొట్టి పేదలకు పంచే విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. గత సంవత్సరం ఉద్యమ ఫలితంగా, ప్రభుత్వం ఫారెస్టుబంజర్లు విడగొట్టి పంపకం చేస్తామని సూత్రప్రాయంగా అంగీకరించినను ఏవో కుంటిసాకులు చూపుతూ యింతవరకు ఈ భూములను విడగొట్టనూ లేదు. పంపకము చేయనూ లేదు. పైగా బంజరు

(మిగతా 6 వ పేజీలో)

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జూలై 8

రాష్ట్రమంత్రివర్గ సమావేశం రేపు మధ్యాహ్నం 3-30 గంటలకు ఛీఫ్ సెక్రటేరియట్ కార్యాలయంలో జరుగుతుంది.

జూలై 24 న పంజాబు శాసనసభ సమావేశం

ముఖ్యమంత్రి బాదల్ ప్రకటన

చండీఘర్, జూలై 8

పంజాబ్ శాసనసభ ప్రత్యేక సమావేశం అగస్టు 5 వ తేదీన కాక జూలై 24 వ తేదీన జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్‌సింగ్‌బాదల్ నేడీ విషయం వెల్లడించారు. గవర్నరు శ్రీ డి. సి. పావతేతో నేడు సమావేశం జరిపిన అనంతరం ఆయన పై ప్రకటన

(మిగతా 2 వ పేజీలో)

సాగర్, పోచంపాడు ఆయకట్టు ప్రాంతాల అవసరాలు

కేంద్రంచే పథకం తయారు

న్యూఢిల్లీ, జూలై 8

నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాల అవసరాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిపుణులు అధ్యయనం చేసేందుకు కేంద్ర వ్యవసాయశాఖ పథకాన్ని రూపొందించింది.

మరికొన్ని నదీ లోయ ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాల అవసరాలను కూడ ఈ బృందం అధ్యయనం చేస్తుంది.

40 లక్షల ఎకరాలకు ఉపయోగం వుండే వివిధ ప్రాజెక్టుల నదీ జలాలను దానిని వినియోగించుకునేందుకు తీసుకొనవలసిన చర్యలపై ప్రధానంగా ఈ అధ్యయనాన్ని కేంద్రీక

(మిగతా 2వ పేజీలో)

కేరళలో ఎన్నికల వ్యూహం

తిరువనంతపురం, జూలై 8

కేరళ మధ్యంతరఎన్నికలలో ఐక్యసంఘటన కాంగ్రెసుతో కొన్ని సర్దుబాట్లుచేసుకుంటుందని అయితే, ఐక్యసంఘటనలో కాంగ్రెసుచేరదని రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యం. యన్ గోవిందనాయర్ నేడిక్కడ చెప్పారు.

సెప్టెంబరులో జరుగనున్న మధ్యంతర ఎన్నికలు ఏమాత్రం వాయిదా పడకూడదని ఆయన అన్నారు.

ఎన్నికలు వాయిదా వేయాలని కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, ఇది సరైనది కాదని ఆయన అన్నారు.

గత మూడు ఎన్నికలలో ఉపయోగించబడిన ఓటర్ల జాబితాలు ఇటీవలనే పరిశీలించబడినవని తిరిగి వాటికి సవరణలను

(మిగతా 2వ పేజీలో)

రేపే ఉదయం ఆటతో ∗ విజయవాడ - రాజకుమారిలో

11-7-70 ఉదయం ఆటతో ∗ విశాఖపట్నం - చిత్రాలయలో

విజయవంతముగా ప్రదర్శింపబడుతోన్న ఈ సినిమాస్కోప్ చిత్రాన్ని, సకుటుంబముగా చూచి ఆనందించండి!
E.V.R. పిక్చర్స్ సమర్పించు
భయంకర గూఢచారి
దర్శకత్వం రామన్న
నిర్మాత E.V. రాజన్
విజయా ఆఫీస్

కాడి పట్టి ప్రజల్ని
కత్తి పట్టి దేశాన్ని
కాపాడిన
కర్షక నాయకుని
కమనీయ గాథ
జూలై 15 విడుదల!
ఉదయం 9-25 ని॥లకు ప్రారంభం!
రాజేంద్ర ఆర్ట్సు ప్రొడక్షన్స్
విజయంమనదే
నిర్మాత నందమూరి సాంబశివరావు
దర్శకత్వం బి. విఠలాచార్య
డిస్ట్రిబ్యూటర్సు ఆంధ్ర-జయలక్ష్మి సీడెడ్ నవభారత్ నైజాం ఉషా మైసూరు KCN మూవీస్

పశ్చిమాసియాపై సోవియట్ ప్రతిపాదనలు
నిర్దిష్టమైనవని ఉథాంట్ అభిప్రాయం

జెనీవా, జూలై 7

పశ్చిమాసియా సమస్యపై కొన్ని కొత్త అంశాలతో కూడిన సోవియట్ తాజా ప్రతిపాదనలు నిర్దిష్టమైనవి, వాస్తవికమైనవి అని ఐరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక పత్రికాగోష్టిలో తెలిపారు.

పశ్చిమాసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారం సాధ్యమని తానింకా ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఇటీవల సోవియట్ ప్రతిపాదనలను తయారు చేయడంలో పశ్చిమాసియాలోని ఐరాస శాంతి దూత గున్నార్ జారింగ్‌పాత్ర యేమీ లేదని ఆయన చెప్పారు.

పశ్చిమాసియా సమస్యపై అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రతిపాదించిన తాజా శాంతి పథకం తనకు అంతగా నచ్చలేదని ఆయన సూచనప్రాయంగా తెలియచేశారు.

సోవియట్, అమెరికా ప్రతిపాదనలు రెంటినీ పోల్చి ఎలాటి అభిప్రాయం ప్రకటించటం తనకు యిష్టంలేదని ఆయన అన్నారు. అయితే సుస్థిరమైన, న్యాయమైన శాంతి స్థాపనకు సంబంధించి సోవియట్ ప్రతిపాదనలో కొత్త అంశాలు నిర్దిష్టమైనవి ఉన్నాయని ఉథాంట్ చెప్పారు.

అమెరికా ప్రతిపాదనలో నిర్దిష్టమైన అంశాలు లేవని నేను అనడం లేదు. అయితే ఆ ప్రతిపాదన ఆ సమస్యలోని ఇతర విషయాలకు సంబంధించి ఉన్నాయి" అని ఉథాంట్ అన్నారు.

అరబ్‌లో సోవియట్ మనుషులు విమానాలు, మిసైల్‌ల నిర్వహణలో పని చేస్తున్నారని వచ్చిన ఆరోపణలను ఒక విలేకరి ప్రస్తావించగా, తనకు తెలిసినంతవరకు అరబ్‌లో సోవియట్ మనుషులు, అరబ్ సైన్యాలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప యుద్ధంలో దిగి పని చెయ్యటం లేదని ఉథాంట్ అన్నారు.

పశ్చిమాసియాలో తన ప్రత్యేక ప్రతినిధి గున్నార్‌జారింగ్‌తో తాను ఇటీవల జరిపిన ఫోన్ సంభాషణలో శాంతిదూత జారింగ్ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించటానికి ప్రాతిపదిక ప్రస్తావనకు ఏర్పడిందని తామిద్దరం అభిప్రాయపడ్డామని ఉథాంట్ తెలియపరిచారు.

భద్రతాసంఘం నిర్ణయించాలి

పశ్చిమాసియాకు ఐ.రా.స. శాంతి సైన్యాలను తిరిగి పంపే విషయమై సాధ్యమైనంత త్వరలో ఐ. రా. స. భద్రతా సంఘం నిర్ణయించాలని ఉథాంట్ అన్నారు.

నిర్ణయాన్ని ఐరాస సర్వసభ్య సమావేశం కన్నా భద్రతా సంఘం చెయ్యటమే మంచి అని ఉథాంట్ అన్నారు.

దానివల్ల 1966 లో లాగా ఏదో ఒక్క దేశంవిజ్ఞప్తిచెయ్యటంవల్ల ఐరాస సైన్యాలను వెనక్కు మరలించటం జరగబోదని ఉథాంట్ అన్నారు.

వియత్నాం విషయమై ఒక ప్రశ్నకు ఉథాంట్ సమాధానమిస్తూ, పారిస్‌శాంతి సంభాషణలకు రాయబారిడేవిడ్ బ్రూస్‌ను పంపాలన్న నిక్సన్ నిర్ణయం ఉత్తమమైనదని ప్రశంసించారు. 'అది చాలా ప్రయోజనకరమైన చర్య, సక్రమమైన మార్గంలో తీసుకున్న చర్య' అని ఉథాంట్ హర్షం ప్రకటించారు.

ఐరాస ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత పదవీ కాలం పూర్తయ్యాక తిరిగి కొనసాగే ఆలోచన ఉందా? అని ప్రశ్నించగా, ఐరాస ప్రధాన కార్యదర్శిగా నేనుచేసేందుకు ఒక పదవీ కాలం కన్నా ఎక్కువ ఎవరూ ఆశించకూడదనీ, ఒక నిర్ణీత పదవీ కాలమే సరిపోతుందనీ ఇప్పుడు కూడా తన అభిప్రాయంలో మార్పులేదని ఉథాంట్ తెలిపారు.

"నా దృష్టిలో నా పదవీకాలం పూర్తయే లోగానే, ఇంకా ముందుగానే నేను పదవిని వదలగలిగితే ఇంకా సంతోషిస్తాను. అయినా ఈ విషయమై ఒక ప్రకటన చేసేందుకు ఇది సమయం కాదేమో" అని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా శ్వేతజాతి నిరంకుశ ప్రభుత్వానికి బ్రిటన్ కొత్త ప్రభుత్వం ఆయుధాలను అమ్మటం కొనసాగిస్తుందని వచ్చిన వార్తలపై ఈ దశలో వ్యాఖ్యానించటానికి ఉథాంట్ నిరాకరించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల అమ్మకం విషయమై బ్రిటిష్ ప్రభుత్వ విధానం మార్చనున్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం అధికారయుతంగా నాకేమీ తెలియపరచలేదు. ఇది ఊహాజనితమైన పరిస్థితి అని ఉథాంట్ అన్నారు.

బెంగాల్‌లో కొత్తపార్టీ

కలకత్తా జూలై 7

వినాశనాన్ని అరికట్టే నిమిత్తం విప్లవకారులు పశ్చిమ బెంగాల్లో కొత్తపార్టీని ఏర్పాటు చేయనున్నారు.

రాష్ట్ర యస్. యస్. పి. నాయకులు శ్రీ భూపాల్‌బోస్ పత్రికా విలేకరుల సమావేశంలో నేడు పై విషయాన్ని వెల్లడించారు. విప్లవ కారుల సన్నాహక సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. కొత్త పార్టీ భవిష్యత్ కార్యక్రమాలకు ప్రణాళికను రూపొందించే నిమిత్తం ఈ కమిటీ త్వరలో "విప్లవ సమ్మేళనాన్ని" ఏర్పాటు చేయనున్నదని అన్నారు.

గత 22 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పనిచేసిన విధానం, ఆపార్టీని పూర్తిగా బలపరుస్తున్న వారికి కూడా అసంతృప్తిని కలిగించిందని చెప్పారు. ఐక్య సంఘటన ప్రభుత్వాలు కూడా విఫల మయ్యాయని అన్నారు.

జోర్డాన్-పాలస్తీనా గెరిల్లాల మధ్య ఒప్పందం

అమ్మాన్, జూలై 7

జోర్డాన్ సైనికులు - పాలస్తీనా విముక్తి దళాలమధ్య కొత్తగా ఘర్షణలు జరుగకుండా నివారించేందుకు వీలుగా, జోర్డాన్ ప్రభుత్వం పాలస్తీనా విముక్తి సంఘటన కేంద్రకమిటీల మధ్య ఒకఒప్పందం కుదిరిందని నేడిక్కడ ప్రకటించారు.

పాలస్తీనా విముక్తి సంఘటన కేంద్ర ప్రతినిధి కమల్ నాజర్ పై విషయాన్ని ప్రకటించారు, సమావేశానికి జోర్డాన్ ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్రకమిటీ ప్రతినిధులు, ట్రిపోలీ కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశానంతరం కమల్ నాజర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఒప్పందం అమలును పరిశీలించే నిమిత్తం శాశ్వతసంయుక్త కమిషన్‌ను ఏర్పాటు చేయటానికి ఉభయ పక్షాలు అంగీకరించాయన్నారు.

జోర్డాన్, పాలస్తీనా విముక్తి సంఘటన ప్రతినిధులు, ట్రిపోలీ కమిటీ సభ్యులయిన అల్జీరియా, ఈజిప్టు, సూడాన్, లిబియాదేశాల రాయబారులతో ఈ కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు.

భారత్-బ్రిటన్‌ల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 7

యూరోపు ఉమ్మడి మార్కెట్టులో బ్రిటన్ సభ్యత్వం పొందినట్లయితే, ఆదేశం కల్పించ దలచిన రక్షణలను గురించి బ్రిటన్-భారత్‌ల మధ్య లండన్‌లో చర్చలు జరుగనున్నాయి.

అక్టోబరు 1వతేదీతో ప్రారంభమయ్యేవచ్చే 3సంవత్సరాలలో యూరోపు ఉమ్మడి మార్కెటు సభ్యదేశాలకు నూలు వస్త్రాల ఎగుమతుల కోటాలనుగురించి ప్రస్తుతం బ్రెస్సెల్స్‌లోసంప్రదింపులు జరుపుతున్న భారత విదేశీ వాణిజ్య శాఖ సీనియర్ అధికారి బ్రిటన్ అధికారులతో చర్చలు జరిపే నిమిత్తం లండన్ వెళతారు.

ఒకవేళ బ్రిటన్-యూరోపు ఉమ్మడి మార్కెట్టులోసభ్యత్వం పొందినట్లయితే డ్యూటీ లేకుండాఆదేశానికిఎగుమతిచేస్తున్నభారతఎగుమతులకు బ్రిటన్ కల్పించదలచిన రక్షణలను గురించి చర్చలు జరుగుతాయి.

మాస్కోలో నాజర్

న్యూఢిల్లీ, జూలై 7

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ మరొక 10 రోజులపాటు సోవియట్‌లో ఉంటారని నెదర్లాండ్ రేడియో తెలిపింది.

నాజర్ మాస్కోలో ఉన్న సమయంలో పశ్చిమాసియా సమస్యపై ఎక్కువగా చర్చలు జరుపుతారని, వైద్య చికిత్సను పొందుతారని అరబ్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

దక్షిణ వియత్నాం, కొరియా, తైవాన్‌లకు ఆహ్వానాలు రద్దుచేయాలి
సోవియట్ ప్రతినిధిడిమాండ్

ఐ. రా. స. జూలై 8

ప్రపంచ యువజన మహాసభకు దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్ ప్రతినిధి వర్గాలకు పంపిన ఆహ్వానాలు రద్దుచేయాలని సోవియట్ నేడిక్కడ డిమాండ్ చేసింది.

సోవియట్ ప్రతినిధులు నేడిక్కడ పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తర వియత్నామ్, ఉత్తర కొరియా, దక్షిణవియత్నామ్‌లోని జాతీయ విముక్తి సంఘటనల యువజన సంస్థలకు ఆహ్వానాలు పంపటంలో పక్షపాతవైఖరి అవలంబించారని సోవియట్ ప్రతినిధులు వెల్లడించారు.

ఇంతవరకు ఈ ఆహ్వానాల విషయమై చైనా ఎట్టి సమాధాన మివ్వలేదు. మహాసభకు హాజరుకాలేమని ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాంలు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితులలో మహాసభకు హాజరవ్వలేమని దక్షిణ వియత్నాం జాతీయవిముక్తి సంఘటన తెలిపింది.

అయితే పశ్చిమ జర్మనీ, తూర్పు జర్మనీ, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాంలు యీ ఆహ్వానాలను అంగీకరించాయి.

రేపు ఎన్నికవబోయే 18మంది సభ్యుల కార్య నిర్వాహక వర్గం ఆహ్వానాల రద్దు విషయం పరిశీలించాలని సోవియట్ డిమాండ్ చేసింది.

ప్రపంచ యువజన మహాసభ 4 ముఖ్య సమస్యలను పరిశీలించబోతుంది. ప్రపంచ శాంతి, విద్య, అభివృద్ధి, చుట్టుపట్ల వాతావరణం మొదలయిన సమస్యలను మహాసభ కమిషన్ చర్చిస్తుంది. కమిషన్ సిఫార్సులు బహిరంగ చర్చల్లో ఆమోదానికై ప్రవేశపెట్టబడతాయి

కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర దేశాలకు ఆహ్వానాలు పంపబడ్డాయి. ప్రపంచ యువజన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జెనీవా ప్రధాన సంఘం యీ ఆహ్వానాలు పంపింది.

ప్రథమ ప్రపంచ యువజన మహాసభ రేపిక్కడ ప్రారంభమౌతుంది. దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్ ప్రతినిధి వర్గాలు కీలుబొమ్మ ప్రభుత్వాల ప్రతినిధులని ఆ కారణంగా వారి ప్రాతినిధ్యం రద్దు చేయాలని సోవియట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

ఇండో చైనాలో అమెరికా సామ్రాజ్యవాద కార్యకలాపాలను ఖండించడానికి ఈ ప్రతినిధివర్గాలు ఆటంకం కల్గిస్తాయని సోవియట్ ప్రతినిధివర్గం తెలిపింది. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్న అరబ్‌లకు మద్దతిచ్చేందుకు వీరు అడ్డు తగుల్తారని ప్రతినిధివర్గం వెల్లడి చేసింది

సోవియట్ ప్రతినిధి వర్గం దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వాల ప్రతినిధులనే కాక, గ్రీసు, స్పెయిన్, పోర్చుగల్ ఫాసిస్టు ప్రభుత్వ ప్రతినిధులను కూడా ఖండించింది.

భారత చిత్రాలపై 25 శాతం కోత
సింహళ ప్రభుత్వంచే

కొలంబో, జూలై 7

భారతదేశం నుండి దిగుమతి చేసుకొనే తమిళ చిత్రాలు, యితర చిత్రాలపై 25 శాతం, ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకొనే చిత్రాలపై 15 శాతం కోతను సింహళ ప్రభుత్వం విధించింది.

విదేశీ చిత్రాలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్న దృష్ట్యా, స్వదేశీ చిత్రాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని స్థానిక చలన చిత్ర నిర్మాతలు ఫిర్యాదు చేసిన దృష్ట్యా సింహళ ప్రభుత్వం పై విధంగా కోతను విధించింది. ప్రభుత్వ నిర్ణయం వచ్చే మూడు నెలల కాలం అమలులో వుంటుంది. తరువాత తిరిగి పునర్విమర్శ చేయటం జరుగుతుంది.

దేశంలోని చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే నిమిత్తం పై చర్యలను తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రకటనలో తెలియచేశారు.

చిత్రాల పంపిణీ, దిగుమతిని స్వాధీనం చేసుకొనే నిమిత్తం ప్రభుత్వం త్వరలో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నది. సుదీర్ఘచిత్రాల దిగుమతిని కూడా ఈ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

చలన చిత్రాలలో ముద్దులు
దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి వ్యతిరేకత

మద్రాసు, జూలై 7

భారతీయ చలన చిత్రాలలో ముద్దులను, నగ్నదృశ్యాలను ప్రవేశపెట్టటానికి అనుమతించవచ్చునని ఖోస్లా కమిటీ చేసిన సిఫారసులను దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి వ్యతిరేకించింది.

నిర్మాతల స్వేచ్ఛకై చేసిన కమిటీ సిఫారసులపట్ల వాణిజ్యమండలి హర్షాన్ని వెల్లడించిందనప్పటికీ, భారతీయ చలనచిత్రాలలో నగ్న దృశ్యాలను, ముద్దులను ప్రవేశపెట్టటానికి ఎలాంటి పరిస్థితులలోను అనుమతించరాదని 31 వ వార్షిక నివేదికలో వాణిజ్య మండలి తెలియజేసింది.

బ్రిటన్ - సోవియట్ సత్సంబంధాలు
డగ్లస్ హోమ్ సూచన

లండన్, జూలై 7

ఇంగ్లండ్, సోవియట్‌ల మధ్య సంబంధాలలో తీవ్ర స్థితిని తగ్గించేందుకు, ఇరు దేశాల మధ్య చర్చలను బ్రిటన్ ఆహ్వానిస్తుందని, బ్రిటన్ విదేశాంగమంత్రి అలెక్ డగ్లస్ హోమ్ నేడిక్కడ అన్నారు. వియత్నాం, కొరియావంటి సమస్యలపైన ఈ తీవ్రత లున్నాయని ఆయన తెలిపారు.

ఆయన కామన్స్‌సభలో విదేశీ వ్యవహారాలపై చర్చను ప్రారంభించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కన్సర్వేటివ్ ప్రభుత్వం కమ్యూనిస్టులతో సంబంధాలపై ప్రతి ఒక్క అవకాశాన్ని పునః పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

పశ్చిమాసియాలోని యుద్ధంవలన ప్రపంచ శాంతికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఐక్య రాజ్యసమితి మధ్యవర్తి గున్నార్ జారింగ్‌ను సూచిస్తూ శాంతికై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

వెయ్యిరూపాయిల్తో అనకట్ట నిర్మాణం

నాగర్‌కోయిల్, జూలై 8

ఒక అనకట్ట నిర్మాణానికి 1027 రూపాయలు మాత్రమే ఖర్చయింది. ఈ ఆశ్చర్యకరమైన విషయాన్ని కన్యాకుమారి జిల్లాకలెక్టర్ ఆ అనకట్ట ప్రాంతాన్ని దర్శించిన పత్రికలవారికి చెప్పారు.

ఈ అనకట్ట పేరు కామింసంపనార్ అనకట్ట, దాన్ని మహేంద్రగిరి పోయిగాయ్ పర్వతాల మధ్య కన్యాకుమారి, తిరునల్వేలి జిల్లాల సరిహద్దులో నిర్మించారు, తిరునల్వేలికి నీటి సదుపాయం కల్గించేందుకు ఈ అనకట్ట నిర్మించబడింది.

ఈ అనకట్టను 1912 లో అప్పటి తిరువాన్కూరు ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వం మధ్య ఒప్పందంతో నిర్మించారు.

అమెరికా ఖండాన్ని కనిపెట్టిన ఖ్యాతి ఆసియావాసులదే
క్రీ॥ పూ॥ 1500 నాటి దేశ పటాలపై సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశోధన

మాస్కో, జూలై 8

"అమెరికా దేశాన్ని ముందుగా క్రీస్తు పూర్వం 1500 నాటికే కనిపెట్టిన ఖ్యాతి ప్రాచీన ఆసియా ప్రయాణీకులకు దక్కాల్సి ఉందని" ప్రఖ్యాత సోవియట్ చరిత్ర పరిశోధకులు ఇద్దరు సిద్ధాంతంగా రూపొందించారు.

లెనిన్‌గ్రాడ్‌కు చెందిన లెవ్‌గుమిలేవ్, బోరిసావ్ కుజ్నెత్సోవ్‌లు ఈవిషయాన్ని తమ పరిశోధనల ద్వారా రూపొందించారని టాస్ తెలిపింది.

క్రీస్తుపూర్వం 1500 సంవత్సరాల నాటికే అమెరికా ఖండాన్ని గూర్చి ప్రాచీన ఆసియా భౌగోళిక వేత్తలకు తెలుసునని పరిశోధనలో రూఢి అయింది.

ప్రాచీన టిబెట్ గ్రంథాలలో ప్రపంచంలో కెల్లా ప్రాచీనమైన దేశచిత్రపటాలు దొరికాయి. ఈ చిత్రపటాల సంగతి ఇది వరలో చరిత్రపరిశోధకులకుకూడా తెలుసు. వాటిని వారు చూశారు. అయితే అవి బౌద్ధమతానికి సంబంధించిన వృత్తాలో లేక మరేదో భూములకు సంబంధించిన నమూనాలో అనుకున్నారు తప్ప దేశపటాలని ఊహించలేదు

అయితే ప్రాచీన టిబెట్, భారత భౌగోళిక శాస్త్రాల అధ్యయనం చేసిన ఎంతో కృషిమీద ఈ అభిప్రాయం మార్చుకోటం జరిగింది.

ప్రాచ్యసముద్రానికి బాగా దూరంగా హరితమయంగా పడిఉన్న విస్తీర్ణమైన భూభాగం అమెరికాయేనని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ఊహను భాషావేత్త కుజ్నెత్సోవ్ కనిపెట్టిన విషయాలవల్ల దృఢపడింది. పూర్తిగా అమెరికా పదమైన 'టొబాకో' (పొగాకు) అన్నది ఎన్నో ప్రాచీన భాషలలోకి, పదజాలంలోకి ప్రవేశించిందని ఆయన తమ పరిశోధనలో రుజువు పరిచారు.

మానవాళికి మొట్టమొదట భౌగోళిక శాస్త్రం భిక్ష పెట్టిన సుమేరియన్‌లు, బాల్టియన్లకు అమెరికా ఖండాన్ని గురించి తెలుసునని ఈ పరిశోధన రుజువు పరిచింది.

'శంబాలా దేశంగా' పేర్కొనబడిన మరొక చిత్రపటం దొరికింది. ఇది టిబెటన్ - షా నెమంగ్ పదకోశంలో లభించింది.

ఇది - యీ చారిత్రక పరిశోధకులను ఆకర్షించింది. ఇది ప్రాచీన ప్రపంచ చిత్రపటం. ఇందులో బాబిలోనియన్, సూషా, ఈజిప్టు ఇథియోపియా, తురాన్‌కు చెందిన సంచార జాతుల భూములను గురించి కొంత వివరణ వుంది.

పర్షియా ప్రాచీన రాజధాని 'పాసర్గడే' ప్రపంచం మధ్యలో గుర్తించబడింది.

ఆ అజ్ఞాత చిత్రకారుడు సైరస్ సమాధిని 8 మెట్లుగల పిరమిడ్‌గా చిత్రించి చుట్టూ ఆకాశ వనాలను ("హేంగింగ్ గార్డెన్స్") చూపారు.

శంబాలా దేశ చిత్రపటం అలెగ్జాండర్ దండయాత్రల అనంతరం ఉన్న సరిహద్దులను చూపుతున్నది. దీన్నిబట్టి ఈ చిత్రపటం చిత్రించిన కాలం క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దం నాటిది కావచ్చునని సోవియట్ శాస్త్రజ్ఞులు ఊహిస్తున్నారు.

ఈ చిత్రపటాన్ని, పదకోశాన్ని ఆర్కిమెడీసు సామ్రాజ్యం కూలిపోయాక హిమాలయాలకు అవతలివైపున పారిపోయిన పర్షియా శాస్త్రజ్ఞులు రచించి ఉంటారని సోవియట్ శాస్త్రజ్ఞులు ఊహిస్తున్నారు.

ఇంతకాలం ఎవరికీ అంతు పట్టకుండా ఉన్న ప్రాచీన భారత, టిబెటన్ గ్రంథాలలోని చిత్రపటాలు, భౌగోళిక విషయాలు కనిపెట్టడానికి ఈ పరిశోధన మూలంగా వీలుపడుతుంది.

బాదల్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చేశారు.

జూలై 24 వ తేదీన శాసనసభ సమావేశం తన [illegible]వల్లనే జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆగస్టు 5 వ తేదీకి ముందే సమావేశం జరపాల్సిందిగా గవర్నర్ తనను కోరలేదని ఆయన అన్నారు.

జూలై 24 వ తేదీన శాసనసభ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా తాను స్పీకర్‌కు సిఫార్సు చేస్తున్నానని ఆయన అన్నారు.

పంజాబులో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని ప్రధాని శ్రీమతి గాంధికి వివరించేందుకు శుక్రవారం న్యూఢిల్లీ వెళతానని ఆయన చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలపై కూడా ఆయన ప్రధానితో చర్చిస్తారు.

ఇంకా ఇతర కేంద్రనాయకులతో చర్చలు జరుపుతారా? అని ప్రశ్నించగా ఎవరితోనూ మాట్లాడరాదని కోరుకుంటానని చెప్పారు.

తనకు శాసనసభలో ఇంకామెజారిటీ ఉన్నదనీ, జూలై 24 వ తేదీన అది సభలో రుజువవుతుందనీ ఆయన అన్నారు. ప్రగతిశీల పార్టీలన్నీ తనకు మద్దతు నిస్తాయని భావిస్తున్నానని ఆయన అన్నారు.

అయితే ఆయా పార్టీల పేర్లను ఆయన చెప్ప నిరాకరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రగతిశీలపార్టీ అని అన్నారు.

తాలి వార్తలు

చండీఘర్, జూలై 7

రాష్ట్రంలోని పరిస్థితులను తాను అంచనా వేస్తున్నాననీ, బాదల్ మంత్రి వర్గాన్ని రద్దు చేయాలని ప్రతిపక్షంచేసినడిమాండ్‌నుముఖ్యమంత్రి సిఫార్సు చేసినట్లుగా ఆగస్టు 5 కు ముందే శాసనసభను సమావేశపరచే విషయాన్ని పరిశీలిస్తున్నానని పంజాబ్ గవర్నరు శ్రీ డి. సి. పావతే నేడిక్కడ అన్నారు.

శ్రీ గుర్నాంసింగ్, కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడు శ్రీ హరీంద్ర సింగ్, మంత్రులు శ్రీయుతులు బల్వంతసింగ్, యస్. యస్. జస్సీలతోసహా ప్రతిపక్షనాయకులతో చర్చలుజరిపిన అనంతరం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏ ఒక్క శాసన సభ్యునిపైనా ప్రభుత్వం దౌర్జన్యం చేయకుండా తాను చూడగలనని శ్రీ గుర్నాంసింగ్‌కు హామీ యిచ్చానని అన్నారు

ప్రతిపక్షసభ్యులు తీసుకవచ్చిన విషయాలను పరిశీలించడం ఎప్పుడు పూర్తవుతుందో తాను చెప్పలేనని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్‌సింగ్ బాదల్‌తో తాను త్వరలో సమావేశమౌతానని ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

ఇంతకుముందు శ్రీ బాదల్ తనను కలుసుకున్నపుడు ఆయన అనుయాయుల సంతకాలతో కూడిన జాబితాను సమర్పిస్తానని తనకు తెలిపారని శ్రీ పావతే అన్నారు.

అంతకుముందు గవర్నరును మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ కలుసుకున్నారు, 103 మంది సభ్యులుగల శాసనసభలో బాదల్ మద్దతుదార్ల సంఖ్య 42 కు తగ్గిపోయింది, గనుక మంత్రివర్గాన్ని రద్దు చేయాలని గవర్నరును కోరానని శ్రీ గుర్నాంసింగ్ పత్రికా విలేకరులతో అన్నారు.

ఒకమాసం అనంతరం శాసనసభనుసమావేశ పరచడంలో అర్థంలేదు. అవిశ్వాసం చేయనమంటే అధికార యంత్రాంగంద్వారా శాసన సభ్యులను లోబరుచుకొనటానికి శ్రీ బాదల్‌కు అవకాశం యివ్వడమేనని ఆయన చెప్పారు.

బాదల్ మంత్రివర్గాన్ని ఒక్క క్షణం కూడా సహించడానికి వీలులేదని శ్రీగుర్నాంసింగ్ తనడిమాండ్‌నువివరిస్తూ గవర్నరుకు ఒక లేఖ పంపించారు.

శ్రీ బాదల్ రాజీనామా చేయాలని కాంగ్రెసు, జనసంఘం, కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్రపార్టీ, యస్. యస్. పి. లు కూడా డిమాండ్ చేశాయని ఆయన తనలేఖలో పేర్కొన్నారు.

గవర్నర్‌తో చర్చలు

ఆర్థిక మంత్రి శ్రీ బల్వంత్‌సింగ్ విద్యుత్‌మంత్రి శ్రీ యస్. యస్. జస్సీలతో నేటి మధ్యాహ్నం గవర్నరు శ్రీ పావతే చర్చలు జరిపారు. చర్చలు 40 నిమిషాల పాటు జరిగాయి.

శాసనసభను ఆగస్టున సమావేశపరుస్తున్నందుకు తనకు సంతోషంగా ఉన్నదని గవర్నరు తమతో అన్నారని శ్రీ బల్వంత్‌సింగ్ పత్రికా విలేకరులకు తెలిపారు.

ప్రభుత్వం అనేక బిల్లులను తీసుక రావాలని తలపెట్టిన కారణంగా శాసనసభ గతంలో నిర్ణయించినట్లుగా మూడు రోజులు గాకుండా ఎక్కువరోజులు జరగ వచ్చునని ఆయన సూచనప్రాయంగా అన్నారు.

శ్రీ గుర్నాంసింగ్ వ్యాఖ్య

సంత్ నాయకత్వానఉన్న అకాలీదళ్‌కు విధేయులుగా ఉంటామని చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘించినందుకు హోలీ అకాలీ తఖ్త్‌లోగా గుర్నాంసింగ్, ఆయన అనుయాయులు క్షమాపణ చెప్పినట్లయితే రాజకీయాల నుండి నిష్క్రమిస్తానని, పంజాబ్‌ను వదలి వెడతానని నిన్న అకాలీదళ్‌నాయకుడు సంత్ ఫతేసింగ్ చేసిన ప్రకటన చిత్తశుద్ధితో కూడినది కాదని పంజాబ్ ముఖ్యమంత్రి గుర్నాంసింగ్ నేడువ్యాఖ్యానించారు.

సాగర్ అవసరాలు

(1 వ పేజీ తరువాయి)

రిస్తారు.

నాలుగవ ప్రణాళికలో ప్రధానమైన ప్రాజెక్టు ప్రాంతాలలో కమ్యూనికేషన్ల కొరకు, మార్కెట్ సౌకర్యాల కొరకు రు 15 కోట్లు వెచ్చిస్తారు.

ఈ ప్రాజెక్టులు: నాగార్జునసాగర్, పోతంపాడు, కోసి (బీహార్) తుంగభద్ర (మైసూర్ ఆంధ్రప్రదేశ్) రాజస్థాన్ కాలువ(రాజస్థాన్) కాంగ్సబతి (పశ్చిమ బెంగాల్) తవా (మధ్య ప్రదేశ్) మహీకడన్ (గుజరాత్) కావేరి డెల్టా (తమిళనాడు) జయక్వాడి (మహారాష్ట్ర)

ఆదివారంనాడు ఇక్కడ ముగిసిన రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశంలో పిల్లకాలవల నిర్మాణానికి, భూమి తయారు చేసేందుకుద్దేశించిన పథకాలకు ప్రాముఖ్యతను యివ్వాలని సిఫార్సు చేసింది

మంచి ఫలితాలను సాధించేందుకు సరయిన పంట పద్ధతిని, భూమి, నీటివినియోగ పద్ధతులను ప్రవేశ పెట్టవలసిందిగా కూడ సమావేశం సూచించింది

ప్రాజెక్టు ప్రాంతాల అభివృద్ధికి అవసరమయిన రవాణా వసతి, మార్కెటింగ్, సౌకర్యాలను కలిగించవలసిన ప్రాముఖ్యతను కూడ సమావేశం సూచించింది.

కొత్తకస్టోడియన్లు
జూలై 15 లోగా నియామకం

శ్రీనగర్, జూలై 7

ఇటీవల రాజీనామా చేసిన వాణిజ్య బ్యాంకుల కస్టోడియన్ల స్థానంలో జూలై 15 లోగా కొత్త కస్టోడియన్లను నియమించటం జరుగుతుందని రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నర్ డాక్టర్ ఆర్. కె. హజారీ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఎంతమంది కస్టోడియన్లు రాజీనామా చేసిందీ ఆయన వెల్లడించలేదు.

వెనుకబడిన రాష్ట్రాలలో భారీ, మధ్యరకం పరిశ్రమల విస్తరణకు ఆర్థిక సహాయాన్ని అందజేసే ఒక పథకాన్ని రిజర్వు బ్యాంకు ఆమోదించిందని ఆయన తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయంపై 3½ శాతం వడ్డీ విధించటం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం 8 నుండి 9 శాతం వరకు వడ్డీ వున్నది.

భారీ పరిశ్రమలకు కూడా ఇటువంటి సహాయాన్ని అందజేసేందుకు వీలుగా ఒక పథకాన్ని రూపొందించటం జరుగుతున్నదని ఈ నెలాఖరులోగా దాన్ని ప్రకటించటం జరుగుతుందని చెప్పారు. ఇకనుండి ప్రైవేటు ప్రాజెక్టులకు మాత్రమే బ్యాంకులు ఆర్థిక సహాయంచేయాలన్న ఆంక్షలు వుండబోవన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందచేయడానికి సూత్రప్రాయంగా ఎలాంటి అభ్యంతరాలు లేవని అన్నారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో బ్యాంకింగ్ సౌకర్యాల విస్తరణకు సంబంధించిన పథకాలను పరిశీలించేనిమిత్తం ఆయనఇక్కడికి వచ్చారు. ఈ సంవత్సరాంతానికి రాష్ట్రంలో మొత్తం 90 వాణిజ్య బ్యాంకులు వుండగలవన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 వాణిజ్య బ్యాంకులు వున్నాయి.

మచిలీపట్నంవద్ద బస్సు ప్రమాదం

మచిలీపట్నం, జూలై 8

ఇక్కడకు రెండుమైళ్ళ దూరంలో బస్సు ఒకటి బోల్తాపడి అనేకమంది గాయపడ్డారు. వారిలో 5 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

తీవ్రంగా గాయపడిన వారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. వారిలో ఒకరి పరిస్థితి క్లిష్టంగా వున్నది.

ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొనకుండ తప్పించేందుకు డ్రైవరు ప్రయత్నించిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

ఎదురుగా వస్తున్న బస్సు ఢీ కొనకుండ ప్రమాదం తప్పించటంతో బస్సు రోడ్డు దాటిపోయి బోల్తా పడింది, బస్సు నిండా ప్రయాణీకులు వున్నారు.

గ్రామీణవర్క్‌షాపులు,నమూనా గ్రామాల కార్యక్రమాలు
రాష్ట్రంలో ప్రప్రథమంగా కృష్ణాజిల్లాలో ప్రారంభం

మచిలీపట్నం. జూలై 8

గ్రామీణ వర్క్‌షాపులు, నమూనా గ్రామాలను ఏర్పరచే కార్యక్రమం రాష్ట్రంలో ప్రప్రథమంగా కృష్ణాజిల్లాలో ప్రస్తుత సంవత్సరంలో ప్రారంభించబడుతూంది.

కృష్ణాజిల్లాపరిషత్ జనరల్ సమావేశంలో పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కోటేశ్వరరావు యీ విషయాన్ని వెల్లడించారు.

నైపుణ్యంగల చేతివృత్తి కారులను ప్రోత్సహించి వారికి వారే లఘుపరిశ్రమలను స్థాపించుకొనుటకు ఈ కార్యక్రమాలు ఉద్దేశింపబడ్డాయి

విద్యుత్, నీరు, వార్తాసౌకర్యాలు వున్నచోట, నైపుణ్యంగల చేతివృత్తిదారులు అధికసంఖ్యలోవున్నచోటఈకార్యక్రమాలను అమలుపరుస్తారు. కొద్దిపాటి పెట్టుబడులు పెట్టేవారు యీ ప్రదేశాలలోవుండాలి. అంతేకాక మార్కెటింగ్ సౌకర్యాలు గూడ బాగా వున్నాయి.

ఈ విధమైన వర్క్‌షాపు కార్యక్రమాలు వున్న గ్రామాలు నమూనాగ్రామ కార్యక్రమం క్రిందకు వస్తాయి యీ గ్రామాలలోని ప్రతి ఒక్క చేతివృత్తి కారునికి యీ కార్యక్రమం క్రింద ఋణ సౌకర్యం లభిస్తుంది. వీరికి ఋణసౌకర్యాలతో బాటు ముడి వస్తువులను సరఫరా చేస్తారు, మార్కెటింగ్ సౌకర్యాలను కూడ కలుగచేస్తారు.

నక్సలైట్ల జననీజనకులు
కర్పూరీఠాకూర్ అభిప్రాయం

పూర్ణియా, జూలై 8

పేదరికం, అన్యాయం-ఇవి నక్సలిజం జననీజనకులు అని ఎస్. ఎస్. పి చైర్మెన్ శ్రీ కర్పూరి ఠాకూర్ నిన్నయిక్కడ పత్రికల వారితో అన్నారు.

అన్యాయం, పేదరికం, అసమానతలను సంఘ జీవనంనుండి తొలగించిన పక్షంలో నక్సలైట్ల ఉద్యమం దానంతట అదే అంతరించి పోతుందని ఆయన అన్నారు.

నక్సలైట్లను గూండాలు, దుండగులు అని అనటం సరికాదనీ సాంఘిక రాజకీయ ఆర్థిక పరంగా జరిగిన అన్యాయాలకు ఇది ప్రతిబింబమని ఆయన అన్నారు.

ముగ్గురు అంధులకు తిరిగి దృష్టి

బెంగుళూరు, జూలై 7

బెంగుళూరులోని సెయింట్ మార్థా ఆస్పత్రిలో నిర్వహించిన శస్త్ర చికిత్సల ఫలితంగా ఇద్దరు అంధ బాలురకు, ఒక అంధ బాలికకు తిరిగి దృష్టి వచ్చింది.

12 సంవత్సరాలుగల వద్మాంబక్కి అనే బాలిక షిమోగాకు చెందిన ఒక ఉపాధ్యాయుని కూతురు. 14 సంవత్సరాలు గల ముఖర్ అహ్మద్, 12 సంవత్సరాలు గల జవాద్ అహమ్మద్ లు షిమోగాకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి కుమారులు.

సహకార స్పిన్నింగ్ మిల్లుల పనితీరు
అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాదు, జూలై 8

సహకార స్పిన్నింగ్‌మిల్లులలో కావలసినంత పెట్టుబడి లేకపోవటం వల్లనో, లేక మిల్లులలో పాత యంత్రాలు ఏర్పాటు చేయబడటం వల్లనో హైదరాబాదు, చీరాల మిల్లులు ప్రారంభించి నప్పటినుంచీ చాల అసంతృప్తి కరంగా పనిచేస్తున్నాయని ఒక అధికారి చెప్పారు.

ఈ విషయాన్ని ఆయన అసోసియేటెడ్ న్యూస్‌సర్వీసు విలేకరికి చెప్పారు.

హైదరాబాదులోని నేతా సహకార స్పిన్నింగ్ మిల్లుకు 36 లక్షల రూపాయలకు పైగా నష్టంవచ్చిందనీ ఆ మిల్లును ఇంకా అధికనష్టమునుండి బయటపడవేసే అవకాశాలు లేవనీ ఆయన అన్నారు.

మిల్లులు షేర్లుగా పెట్టిన 12 లక్షల 30 వేలు కాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఋణంగా 18 లక్షల 90 వేలను ఇదివరలో పెట్టుబడి పెట్టింది.

ఇంకా ఆ మిల్లుకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం చేయటం అభిలషణీయం కాదనే అభిప్రాయంతో 1968 లో అమిల్లును మూసివేశారు.

దానిని లీజుకు ఇచ్చే విషయం ప్రస్తుతం పరిశీలనలో ఉంది.

చీరాలలోని మిల్లులో కాలదోషం పట్టిన పాత యంత్రాలను తీసి వాటినాటి స్థానంలో కొత్తవాటిని పెట్టే ప్రయత్నాలు ఉత్పత్తి అభివృద్ధికరచే ప్రయత్నాలుజరుగుతున్నాయి.

ఈ మిల్లుకూ కూడ 22 లక్షల 80 వేల రూపాయల మేరకు నష్టాలు పొందింది. ఈ నష్టాలకు కారణాల్లో ఈ మిల్లుకు తరచుగా ఎలక్ట్రిక్ సరఫరాకు అంతరాయం కలగటం కూడా ముఖ్యమైన కారణం

ఈ విషయమై విద్యుత్ బోర్డుతో చర్చించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూసే ఏర్పాట్లు చేశారు.

గుంతకల్లులోని ఆంధ్ర సహకార స్పిన్నింగ్ మిల్లు దేశంలోని సహకార రంగంలోనే అదే మొదటిది.

ఈ మిల్లు పనితీరు పూర్తి సంతృప్తి కరంగా ఉన్నది, కొన్ని సంవత్సరాలలో నష్టాలు వచ్చినా మరికొన్ని సంవత్సరాలలో లాభాలుకూడా వచ్చాయి. 1969 జనవరి 13కు ముందు మూడు సంవత్సరాలలో జౌళి పరిశ్రమలోనే ఏర్పడ్డ సంక్షోభం కూడా ఈ నష్టాలకు కొంత కారణమైంది.

1969 జనవరి నుండి ఈ మిల్లులో లాభాలు వస్తున్నాయి. ఇది వరకటి నష్టాలను లాభాల్లో పొందటానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుంది.

ఈమిల్లు ఈ సీజన్‌లో ప్రత్తి కొనుగోలుకు 10 లక్షల రూపాయల సహాయంగా ఇవ్వటానికి మంజూరు చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా మరో 2 లక్షల 70 వేలు ఇవ్వాలనే ప్రతిపాదన ఉంది.

ప్రస్తుతం సహకార స్పిన్నింగ్ మిల్లుల ఉత్పత్తి ఏటా 15 వేల బేళ్లు మాత్రమేవుంది రాష్ట్రంలో సహకార వీవర్లకు 2 లక్షల 50 వేల బేళ్ళు అవసరమౌతుంది.

కరీంనగర్, రాజమండ్రి, నెల్లూరులలో సహకార రంగంలో స్పిన్నింగ్ మిల్లుల నిర్మించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్నది.

ఈమిల్లులకు రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్క దానికి 30 లక్షల రూపాయల చొప్పున షేరు ధనం పెట్టుబడిపెట్టింది. భవనాల నిర్మాణం పూర్తయింది, అవసరమైన యంత్రాలలో చాలా భాగం ఇప్పటికే కొనుగోలు చేశారు.

ఇప్పటికే ఈ సహకార మిల్లులకు రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 4 లక్షల50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టింది.

ఋణాల రూపంలో 72 లక్షల 90 వేల రూపాయలు మంజూరు చేసింది, పారిశ్రామిక ఫైనాన్స్ కార్పొరేషన్‌నుండి 1కోటి 10లక్షల రూపాయలమేరకు ఈ మూడు కొత్తమిల్లులు అప్పు పొందేందుకుగాను హామీ ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

జనరల్ నెవిన్ న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూలై 8

బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ రెండురోజులపాటు పర్యటిస్తారు.

జనరల్ నెవిన్‌తోబాటు మేడమ్‌నెవిన్ కూడా ఉన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ, ఉపాధ్యక్షుడు శ్రీ జి. యస్. పాఠక్ ఆయనను విమానాశ్రయంవద్ద కలుసుకున్నారు.

కేరళ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

చేయగూడదని ఆయన చెప్పాడు. ఓటర్ల జాబితాలను తిరిగి తయారీ చేయుటకు సమయం గలదన్న వాదనలో నిజంలేదన్నారు.

వాతావరణం దృష్ట్యా గూడ సెప్టెంబరు ప్రథమంలో ఎన్నికలు జరగటం మంచిదని ఆయన అన్నారు.

శాసనసభలో మెజారిటీగల మంత్రివర్గం ప్రజల తీర్పు పొందాలని నిర్ణయించటం భారతదేశంలోనే ప్రథమమని ఆయన అన్నారు.

ఉత్తమ పార్లమెంటరీ సాంప్రదాయాలను నెలకొల్పుటకు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరపాలని నిర్ణయించటం జరిగిందన్నారు.

ఐక్యసంఘటనలోని ఏ పార్టీగూడ మంత్రివర్గానికి తమ మద్దతును ఉపసంహరించుకొనలేదని ఒకవిలేకరిప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

ఐక్యసంఘటనలోని అన్ని పార్టీలు ఒక జాబితాపై పోటీ చేయవలసిన నైతిక బాధ్యత వున్నదని ఆయన అన్నారు, ఐక్యసంఘటన తాము సాధించిన విజయాల ప్రాతిపదికపై పోటీ చేయగలదని, అధిక మెజారిటీతో గెలువగలదని ఆయన చెప్పారు.

గోవిందనాయర్ హైద్రాబాద్ పయనం

న్యూఢిల్లీ, జూలై 8

కేరళ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గోవిందనాయర్ ఇక్కడనుండి నిన్న హైదరాబాద్ వెళ్ళారు.

న్యూఢిల్లీలో ఆయన ఇతర పార్టీల నాయకులతోచర్చలుజరిపారు. హైదరాబాదులోవున్న అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుతో చర్చలు జరుపుటకు ఆయన వెడుతున్నారు.

కేరళ మధ్యంతర ఎన్నికలలో మార్క్సిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనను ఏర్పరచే విషయమై ఇతర పార్టీల నాయకులతో ఆయన చర్చలు జరిపారు, ఆ సంభాషణల పట్ల ఆయన సంతృప్తిని వెల్లడించారు.

ఐక్యసంఘటనతోపొత్తు కుదుర్చుకునేందుకు కేరళలోని కాంగ్రెసు నాయకులకు పార్టీ అగ్ర నాయకులు అనుమతిచ్చారని తెలుస్తున్నది. ఈ విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఒక నిర్ణయాన్ని ప్రకటించగలదు.

కేరళలో మార్క్సిస్టులతో పొత్తు కుదుర్చు కునేందుకు యస. యస. పి. తన సంసిద్ధతను వ్యక్తంచేసింది. కొన్ని నియోజక వర్గాలకు సంబంధించి సిండికేటు, మార్క్సిస్టు పార్టీ రహస్య ఒప్పందం కుదుర్చుకోవచ్చు.

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 8

కేరళ, పశ్చిమబెంగాల్‌రాజకీయపరిస్థితిపై భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం జూలై 30 వ తేదీన సమావేశమయి చర్చిస్తుంది. ఈ సమావేశం నాలుగు రోజులు జరుగుతుంది

ఈనెల ప్రారంభంలో ప్రారంభించిన భూ ఆక్రమణ ఉద్యమాన్నికూడ కార్యవర్గం సమీక్షిస్తుంది.

బహుశా సెప్టెంబరులో జరిగే కేరళ మధ్యంతర ఎన్నికల పరిస్థితిపై ప్రధానంగా చర్చ జరుగుతుందని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రికి వై. వి. కృష్ణారావుచే మెమోరాండం సమర్పణ

హైదరాబాదు, జూలై 8

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలిసి తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా మాధవపురం ఖాసు చెరువు సాగుదార్లకు సంబంధించిన మెమోరాండంని సమర్పించారు.

73 కుటుంబాలకు జీవనాధారముగావున్న 35 ఎకరాల భూమి నుండి సాగుదార్లను తొలగించాలని కలెక్టరు జారీచేసిన ఆర్డరు అన్యాయమని అందునా వ్యవసాయ పట్టభద్రులకుగాను పేదలు సాగుచేసుకుంటున్న భూమి కేవలం 35 ఎకరాలు కేటాయించనున్నామని తెలుపుట ఆశ్చర్యముగావున్నదని మెమోరాండంలో చెప్పబడింది.

సాగుదార్ల కోర్కెలను సానుభూతితో పరిశీలన జరిపించగలమని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

పాల్వంచహోటల్‌లో ఘర్షణ ఫలితంగా ఒకరి మృతి

కొత్తగూడెం, జూలై 8

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ఎదురుగావున్న పాల్వంచలోని హోటల్‌లో సోమవారం రాత్రి జరిగిన ఘర్షణలో ఒకరు మరణించారు. 5 గురు తీవ్రంగా గాయపడ్డారు.

హోటల్ వర్కర్స్‌కు, కస్టమర్స్‌కు ఏర్పడిన తగాదా వలన యీ ఘర్షణ జరిగింది. గాయ పడినవారిని ఖమ్మం హాస్పిటల్‌లో చేర్పారు.

మద్రాసులో శ్రీ గిరి

మద్రాసు, జూలై 8

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నగరంలో జూలై 12 వ తేదీ వరకు ఉంటారు. ఆయన నిన్ననే భువనేశ్వర్ నుండి ఇక్కడకు వచ్చారు.

ఆయన నిన్న ఇక్కడి ఆస్పత్రిలో అస్వస్థతగావున్న తమ కుమార్తెను చూడాడు

భూస్వాముల స్వాధీనంలోగల ప్రభుత్వ భూముల ఆక్రమణ

దేశ్ రైతు సంఘ కార్యవర్గం పిలుపు

హైదరాబాదు జూలై 8

భూస్వాముల స్వాధీనంలో గల ప్రభుత్వ భూములను ఆక్రమించుటకు రైతుసంఘ కార్యకర్తలు కార్యక్రమం వేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పిలుపు ఇచ్చింది

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదులో శ్రీ వై. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. సమావేశం తెలంగాణాలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలు గావించింది. రైతు సంఘ నిర్మాణం "రైతు రంగం" పత్రిక నిర్వాహణకు సంబంధించిన విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

కార్యవర్గ సమావేశాలు జూలై 3, 4 తేదీలలో జరిగాయి.

ఇనాం రద్దు చట్టం, హైదరాబాద్ కౌల్దారి చట్టం చెల్లనేరదని ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చినందున ఏర్పడిన రైతాంగానికి కలుగుచున్న నష్టాన్ని నివారించుటకు ప్రభుత్వం తక్షణం రాబోయే శాసనసభ సమావేశంలో చట్టాన్ని తేవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలను గావించారు.

ధాన్యం ధర గ్యారంటీలేక ధాన్యంకొనే నాథుడు లేనందువలన రైతాంగం నానా బాధలకు గురిఅగుచున్నదని ఆహార కార్పొరేషన్ వ్యాపకంగా ధాన్యం కొనుగోలు చేయాలని, రాష్ట్రాన్ని ఒకే ఆహార జోన్‌గా పరిగణించాలని కోరుతూ ఒక తీర్మానం చేయడం జరిగింది.

గత రెండుమూడు సంవత్సరాలుగా పేదలు కొనసాగిస్తున్న బంజరు అటవీభూముల ఆక్రమణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకవెళ్ళుటకు రైతు సంఘ కార్యకర్తలు తీవ్ర కృషి చేయాలని రైతు సంఘం పిలుపు ఇచ్చింది.

భూస్వాముల స్వాధీనంలో గల బంజరు భూములనుండి వారిని బేదఖల్ గావించి పేదలకు ఆ భూములను పంపకం గావించాలని ప్రభుత్వం గావించిన ఉత్తర్వులు కాగితంపైననే వున్నవని, నీటిపారుదల మంత్రి శ్రీపురుషోత్తమరెడ్డి వంటి బడాభూస్వాములు తదితర భూములు గలవారి స్వాధీనంలో నల్గొండ జిల్లా అనేక భూములు నేటికిని వున్నాయని రెవెన్యూమంత్రి అక్రమ ఉత్తర్వులద్వారా మంత్రి పురుషోత్తమరెడ్డి కుటుంబానికి ఆ భూములను కట్టబెట్టుటకు ప్రభుత్వం చూస్తున్నందున ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తన తీవ్ర నిరసనను తెలియజేసింది.

రెవెన్యూమంత్రి గావించిన అక్రమ ఉత్తర్వుల ప్రభుత్వం ఉపసంహరించుకొని పేదలకు ప్రభుత్వ బంజరు భూములను పంపకం గావించుటకు తగు చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది.

బవరాపురంలో అటవీ బంజరు ఆక్రమణ

13 మంది అరెస్టు

హైదరాబాద్ జూలై 8

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకా బవరాపురం శివారులోవున్న మహాదేవ భూమిని ఆక్రమించడానికి భారతకమ్యూనిస్టు పార్టీ కిసాన్‌సభల పిలుపునందుకొని జూలై 1వ తేదీన రెండు వందలమంది ప్రదర్శన ద్వారా అడవిదగ్గరకు వెళ్ళారు.

అటవీ శాఖవారు పోలీసుల సహాయంతో ప్రజలను చెదరగొట్టి 13 మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో కొల్లాపూర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కూడా వున్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యుల సమావేశం

విజయవాడ జూలై 8

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి సభ్యుల సమావేశం ఈ నెల 1వ తేదీన జరిగింది.

ఇ.ఎస్.ఐ. డాక్టర్ల పారితోషికం విషయమై జరుగుతున్న అన్యాయాన్ని తొలగించాల్సిన అవసరం, వారి ఇతర సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చేందుకై అఖిలభారత ఇ.ఎస్.ఐ. ఉద్యోగుల "డిమాండ్స్‌డే"కి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపును ఈ సమావేశం బలపరిచింది.

ప్రభుత్వం, తక్షణమే అధికారులు వారి కోర్కెలను తీర్చవలసిందిగా ఈ సమావేశం కోరింది.

ఇ.ఎస్.ఐ. వారి కోర్కెలతో ఒక మెమోరాండాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య సర్వీసుల డిప్యూటీ డైరెక్టరుకు పంపాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఈపూరు సమితిలో సర్పంచుల ఎన్నికలు

ఈపూరు, జూలై 8

గుంటూరుజిల్లా ఈపూరు సమితిలోని గ్రామ పంచాయతీల సర్పంచుల పేర్లు ప్రకటించబడ్డాయి.

వనికుంట: పాశం యోగయ్య. ముప్పాళ్ళ: పూజారి వీరయ్య. బొమ్మరాజుపల్లి: ఎర్రంశెట్టి సైదు (కోటేశ్వరరావు). ఇనిమెళ్ళ: తుమ్మలాటి రామయ్య. గరికపాడు: గాదె నాగిరెడ్డి. గుమ్మనంపాడు: విప్పాల వెంకటరెడ్డి. కొచ్చెర్ల: కోరంలేదు. అంగలూరు: కోరం లేదు. వేల్పూరు: కోరం లేదు. నరగాయపాలెం: కోరంలేదు. ఈపూరు: గోరాటి వెంకటరమణారావు. కొండాయపాలెం: కాటూరి అంకమ్మ. అయ్యన్నపాలెం: దామర వెంకటరమణారావు. బొటూరు: అబ్బూరి పేరయ్య. కనుమర్లపూడి: పంగ సత్యనారాయణ. కొత్తూరు: దామలూరి ఆంజనేయులు. బొల్లాపల్లి: అన్నెల పేరయ్య. కొప్పుకొండ: కొటారు వెంకట సుబ్బయ్య. వెల్లటూరు: యడవల్లి వెంకటసుబ్బయ్య. కనుమలచెరువు: కుసాకుల యాకోబు. గుట్లపల్లి: ముదావతు నాగేశ్వర నాయక్. మెల్లవాగు: కొట్టా జానకయ్య. రావులాపురం: అన్నంగి చినకోటయ్య. గండిగనుమల: రావు రామయ్య. రెమిడిచర్ల: మోర్తల సుబ్బారెడ్డి. పద్దెగుంట: పి. వెంకటేశ్వర్లు. పెమ్మనం: మునిపేని మల్లయ్య. కొండమోడు: ఎన్. వెంకయ్య. చిత్తాపురం: గోపు పుల్లయ్య. అగ్నిగుండాల: అగ్నిగుండాల వెంకటరంగారావు.

పారిస్‌కు పుదుచ్చేరి ముఖ్యమంత్రి

పుదుచ్చేరి, జూలై 7

ప్రపంచ తమిళ మహాసభలో పాల్గొనడానికిగాను పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మారికార్ జూలై 10న పారిస్ వెళ్ళనున్నారు.

బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి

కేంద్రానికి నివేదిక

కలకత్తా, జూలై 7

బెంగాల్లో శాంతిభద్రతల పరిస్థితి గూర్చి కేంద్రం కోరిన విధంగా ఆ వారంలో జరిగిన ఘటనలపై నివేదికను రాష్ట్రప్రభుత్వం రూపొందించింది. నిన్న జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో ఈ నివేదికకు తుదిరూపమిచ్చారు. గవర్నర్ సలహాదారు శ్రీ ఘోష్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇలా ఉండగా, నక్సలైట్లు రాష్ట్రంలో వివిధ జిల్లాలలో తమ దాడులను విస్తృత స్థాయిలో సాగిస్తున్నట్లు ఇక్కడి పోలీసు ఉన్నతాధికారులకు వార్తలందుతున్నాయి.

నక్సలైట్లు విద్యాసంస్థలు సినిమాహాళ్లు వంటి వాటితోపాటు వివిధ సంస్థల ఆఫీసులపై కూడా దాడులు జరుపుతున్నారని వార్తలు తెలుపుతున్నాయి.

బెంగాల్‌లోని 16 జిల్లాలలో నక్సలైట్ల దాడులు కొనసాగుతున్నాయి.

రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు కొనసాగుతున్నాయి.

ముర్షిదాబాద్ జిల్లా ... హాట్ రైల్వేస్టేషన్‌పై దాడి సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజల సహకారంతో నక్సలైట్లను వెన్నాడి పట్టుకున్నారు. నాదియా జిల్లాలోని కృష్ణనగర్‌లో ఒక కెథలిక్ చర్చిపై నక్సలైట్లు దాడి చేస్తారని ముందుగా తెలిసిన పోలీసులు ఆ ప్రయత్నాన్ని వమ్ము చేశారు. ఆ సందర్భంగా ఒక నాయకుడితో పాటు ముగ్గురు నక్సలైట్లు అరెస్టయ్యారు.

ఆదివారం నాడు కృష్ణనగర్‌లోని ఒక ప్రభుత్వ కార్యాలయంపై బాంబులతో దాడి చేసిన నక్సలైట్లు పోలీసులు రాగానే పారిపోయారు.

బర్ద్వాన్ జిల్లా దుర్గాపూర్‌లో ఒక హిందీ సినిమా ప్రదర్శిస్తున్న సినిమాహాలుపై నక్సలైట్లు దాడిచేసి పొత్తెత్తు యనులిగగొట్టారు. సినిమా తెరకు నిప్పంటించారు. బాంబులు పేల్చారు.

అసన్‌సోల్ నుండి వచ్చిన ఒకవార్త ప్రకారం నక్సలైట్లకు బలమైన కేంద్రమైన దుర్గాపూర్ ఇంజనీరింగ్ కళాశాల ఇటీవలి హత్య సందర్భంగా 16 మంది విద్యార్థులను అరెస్టు చేసినట్లు తెలియవచ్చింది.

చిత్తరంజన్ టౌన్‌షిప్‌లో దేశబంధు విగ్రహంపై నక్సలైట్లు కొందరు దాడిచేసి భవనంపై ఎర్రజెండా ఎగుర వేశారని ఆ తరువాత పోలీసులు దింపి వేశారని అసన్‌సోల్ వార్త తెలుపుతోంది.

డార్జిలింగ్ జిల్లా సిలిగురి నుండి వచ్చిన వార్త ప్రకారం బెలకోబాలోని హైస్కూలుపై నక్సలైట్లు దాడి చేశారు.

ఇక్కడకూడా ఎర్రజెండా ఎగురవేశారు. ఆ తరువాత పాఠశాల అధికారులు జెండాను దింపివేశారు.

బోల్పూర్ కళాశాల ప్రయోగశాలపై ఏసిడ్ బల్బులను కొందరు వ్యక్తులు విసిరారు. ఆ పట్టణంలోనే మరో భాగంలో గాంధీ శిల్పాన్ని పగలగొట్టారు.

హౌరా జిల్లా నుండి వచ్చిన వార్త ప్రకారం ఒక హైస్కూలుపై దాడి జరిగింది. అలమారాలు పగలగొట్టారు. గాంధీ బొమ్మను నాశనం చేశారు.

హుగ్లీ జిల్లానుండి వచ్చిన వార్త ప్రకారం ఆరాంబాగ్ గ్రామంలో ఈ నెల 3న బాంబులు తయారుచేస్తున్న నలుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు.

వినుకొండ పంచాయతీ సమావేశ హాలుకు జిల్లా పంచాయతీ అధికారి శ్రీ డి. జె. జేమ్స్ శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. కమ్యూనిస్టు నాయకులు శ్రీ పులుపుల శివయ్య, వినుకొండ పంచాయతీ అధికారి శ్రీ ఆంజనేయగుప్త, సర్పంచ్ శ్రీ పఠాన్ ఖాసింఖాన్ కూడా ఈ చిత్రంలో వున్నారు.

వినుకొండ సర్పంచ్ ప్రమాణస్వీకారం

ఈ సందర్భంగా సమావేశ హాలుకు శంకుస్థాపన

వినుకొండ, జూలై 7

గుంటూరుజిల్లా వినుకొండ మేజర్ పంచాయితీకి సర్పంచ్‌గా ఎన్నికయిన తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యుడు శ్రీ పఠాన్ ఖాసింఖాన్ ఈ నెల 1న పంచాయితీ కార్యాలయంలో పదవీ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. వి. శివయ్య అధ్యక్షత వహించారు.

అదే సందర్భంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీ డి. జె. జేమ్స్ సమావేశ హాలుకు శంకుస్థాపన చేశారు.

సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వీరిశెట్టి శివయ్య (ఉపసర్పంచ్), అధ్యాపకుడు కవి శ్రీ కంగినేని వెంకటేశ్వరరావు పంచాయితీకి ఎన్నికయిన వారంతా ఐకమత్యంతో నిస్వార్థంతో పని చేయాలన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఆంజనేయగుప్త వందన సమర్పణ చేశారు.

జపాన్ సహకారంతో నూతన పరిశ్రమలు

హైదరాబాద్ జూలై 7

భారత-జపాన్ ఆర్థిక సహకార మండలికి చెందిన ఉన్నతాధికారుల సంఘమొకటి సెప్టెంబరు మాసంలో జపాన్ పర్యటించనున్నది. భారత్‌లో జపాన్ సహకారంతో నూతన పరిశ్రమలు స్థాపించుటకు గల అవకాశాలను యీ సంఘం పరిశీలిస్తుంది.

భారత వాణిజ్యమండలి కార్యవర్గ సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం యీ విషయాన్ని నేడిక్కడ వెల్లడించారు.

ఎగుమతి చేసే వస్తువులను భారత్‌లో ఉత్పత్తి చేసే విషయమై ఉమ్మడి ప్రయత్నాలగూర్చి కూడా యీ సంఘం జపాన్‌తో చర్చిస్తుంది.

జపాన్‌లో కార్మిక వేతనాలు అధికం వున్నందువలన, ప్రపంచ మార్కెట్ పోటీ నిలవలేక పోతున్నది.

భారత దేశంలో కార్మిక వేతనాలు తక్కువగావున్నందువలన, విదేశాలకు ఎగుమతిచేసే వస్తువులను భారత్‌లో ఉత్పత్తి చేయుటకు వీలుంటుందని ఆయన అన్నారు.

తూర్పుపాక్ ఉద్యోగుల సమ్మెపై నిషేధం

కృష్ణానగర్, జూలై 7

మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెపై మూడు నెలలపాటు తూర్పు పాకిస్తాన ప్రభుత్వం నిషేధం విధించిందని పాక్ రేడియో తెలియ చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వు ధిక్కరిస్తే కఠినంగా శిక్షించటం జరుగుతుందని నిన్న విడుదల చేసిన ప్రభుత్వ ప్రకటనలో తెలియచేశారు. ఉద్యోగులు సమ్మెను ఎప్పుడునుండి ప్రారంభించాలని తలపెట్టిందీ పాక్ రేడియో తెలియచేయలేదు.

హరిజనుల పైరు దున్నించిన ఘటన

వరంగల్ తాలూకా పాముమూరులో పెత్తందార్ల ఆగడం

వరంగల్, జూలై 8

వరంగల్ తాలూకా పాముమూరు గ్రామములో పెత్తందార్లు శ్రీ తోట వెంకట్రామరెడ్డి, శ్రీ ఇనుగాల జనార్దనరెడ్డి, శ్రీ బత్తిని జనార్దన్, శ్రీ తాళ్ళ యాకయ్య మరి నలుగురు కలసి - హరిజనులు ప్రభుత్వానికి చెందిన బంజరు భూమిలో 9 ఎకరాలు సాగు చేసుకొంటూ జొన్నపైరు వేసుకొనివుండగా ఆ జొన్నపైరును దున్నించివేశారు.

జూన్ నెలలో యీ దురాగతం జరిగింది. ఈ దురాగతానికి వెనుక పెద్ద కథవుంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలలో భూములు లేని పేదలకు భూములు యిప్పించుతామని పెత్తందారులు ఆశ చూపారు. దీనితో కొంతమంది పెత్తందారుల వెనుక చేరారు. అట్టివారికి భూమి యిప్పించేందుకు హరిజనులు సాగుచేసుకుంటూ వుండిన బంజరు భూములను యిప్పించాలని చూస్తున్నారు.

ఇది చూచిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు అడ్డు తగిలి సాగు చేసుకుంటున్నవారి నుండి భూమి లాగివేసి ఇతరులకు యివ్వకూడదని అన్నారు. దీనితో పెత్తందార్ల పథకం సాగలేదు.

అయితే, మరునటిరోజు పెత్తందార్లు ఏకమై భూముల విషయంలో మెతకదనం వహిస్తే ఓట్లు రావని మరునటిరోజు హరిజనులు వేసుకున్న జొన్నపైరు దున్నించారు. ఈ భూమిలో హరిజనులు ఒక బావి త్రవ్వుకొని వుంటే దాన్నికూడా పూడిపించారు. మోటును కూడా విరుగగొట్టి బావిలో పడవేశారు. తుదకు జొన్నచొప్ప కూడా బావిలో వేయించారు. అడ్డువచ్చినవారిని చంపి బావిలో వేసేందుకు పథకం వన్నారు.

కులతత్వం రెచ్చగొట్టి ఒక కులంవారిపై మరొకకులంవార్ని తగవులకు పురికొల్పారు.

ఈ విషయమై పోలీసులకు రిపోర్టు ఇవ్వబడింది. కాని పలుకుబడి ఉపయోగించి కేసు విచారణకు రానీకుండా చేస్తున్నారు.

ఈ విషయమై ఉన్నతాధికారులు జోక్యం కలిగించుకొని హరిజనులకు న్యాయం కలుగజేయక పోతే గ్రామంలో శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడుతుంది.

ఆసిఫాబాద్‌లో ఆసుపత్రి దుస్థితి

రైతు నాయకుని విమర్శ

హైదరాబాద్, జూలై 8

ఆసిఫాబాద్‌లోని ఆసుపత్రి స్థితి గురించి ఆదిలాబాద్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పి. నరసయ్య ఈ క్రింది విధంగా ప్రకటన చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో గల ప్రభుత్వ ఆసుపత్రి భవనం పడిపోయే ప్రమాదస్థితిలో వున్నది. ఈ భవనానికి వర్షాకాలము ముగియకముందే మరమ్మత్తు జరిపించాలని కోరుతున్నాను. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి భవనం 1928లో నిర్మించారు. సుమారు 15 సంవత్సరాల క్రింద ఆపరేషన్ గది పడిపోయింది కాని ప్రభుత్వం మరలా ఈ ఆపరేషన్ గదిని కట్టించడం అంటూ జరుగలేదు.

1967లో ఒక లారీ ప్రమాదంలో ఆసుపత్రి భవనం ముందు భాగం కుడివైపు గోడవరకు పడిపోయినది. ఈ ఆసుపత్రిలో మొత్తం ఆరు గదులు వున్నాయి.

కాని పై గది వర్షాలు వచ్చినప్పుడు కారుతూ వర్షం వస్తే భవనం లోపల నీరు వస్తున్నది.

ఈవిధంగావున్న భవనం కొద్దిరోజులలోనే పడిపోయే ప్రమాదంలోవున్నది. ఈ ఆసుపత్రికి ప్రతిదినం సుమారు 200 మంది రోగులు వస్తున్నారు. కాని ఈభవనాన్ని గురించి ఇంతవరకు పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు వారుగాని, ఆసుపత్రి అధికారులుగాని ఏలాంటి చర్యలు తీసుకొనలేదు. కాన ప్రభుత్వం తక్షణమే ఆసుపత్రిభవనం మరమ్మతు, ఆపరేషన్ గదిని తిరిగి కట్టించుటకు, ప్రహారి గోడను నిర్మించుట ద్వారా వెనుకబడిన ప్రాంతవాసులకు రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

సహకార సబ్‌రిజిష్ట్రారు కార్యాలయం

వినుకొండ, జూలై 7

గుంటూరుజిల్లా వినుకొండలో రాష్ట్ర సహకారశాఖ పునర్వ్యవస్థీకరణ పథకంలో భాగంగా ఈ నెల 1వ తేదీన తాలూకా స్థాయి సహకార సబ్ రిజిష్ట్రారు కార్యాలయానికి సహకార సబ్ రిజిష్ట్రారు శ్రీ పి. మోహన్‌దాస్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో వినుకొండ విస్తరణాధికారి శ్రీ వహీముల్లా, ఆడిటర్ శ్రీ ఎం. వీరయ్యలు సహకార సంఘాల ఆవశ్యకతను వివరించారు.

బొగ్గారం హైస్కూలు అధ్వాన్న స్థితి

గుంటూరుజిల్లా ఈపూరు సమితిలోని బొగ్గారం హైస్కూలు పాలన అధ్వాన్నంగా తయారయిన కారణంగా ఈ సంవత్సరం 10వ క్లాసులో 20 కిగాను (ఇద్దరే) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

హెడ్మాస్టరు సరిగా బడికి రారని, గ్రామంలో ఎక్కువగా వుండరని తెలుస్తున్నది.

లేబొరేటరీలో కనీసం ఒక గాజుగొట్టం కూడా లేదు. భవనం అధ్వాన్న పరిస్థితిలో వుంది.

కనుక వెంటనే పై అధికార్లు తగినచర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

లోక్‌సభ రద్దుకై ఫార్వర్డ్‌బ్లాక్ కేంద్ర కమిటీ డిమాండ్

ఆగ్రా, జూలై 7

దేశంలో ప్రస్తుతం నెలకొని వున్న క్లిష్ట రాజకీయ పరిస్థితిదృష్ట్యా లోక్‌సభను రద్దుపరచి దేశమంతటా తాజా సార్వత్రిక ఎన్నికలు జరిపించాల్సిందిగా అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ కేంద్రకమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మూడు రోజులపాటు ఇక్కడ జరిగి నిన్న ముగిసిన సమావేశంలో రాజకీయ పరిస్థితిపై తీర్మానంలో కేంద్ర కమిటీ పై విధంగా డిమాండ్ చేసింది.

"ఏకపార్టీ ప్రభుత్వాల రోజులు పోయాయి. స్థిరమైన ప్రగతిశీలమైన ప్రభుత్వం ఏర్పాటుకు వాస్తవిక ప్రాతిపదికపై ఏకాభిప్రాయాలుగల పార్టీల కలయిక ఏర్పడాల్సిన సమయం వచ్చింది" అని తీర్మానం పేర్కొంది.

అభివృద్ధి నిరోధక పక్షాలైన జనసంఘ్ స్వతంత్ర పార్టీల సిండికేట్ ప్రయత్నాలను ఉటంకిస్తూ, దేశరాజకీయాల్లో అభివృద్ధి నిరోధక మితవాద పక్షాల కూటమి ఏర్పడి అధికారాన్ని చేజిక్కించుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీర్మానం పేర్కొంది.

కాబట్టి దేశంలోని అన్ని వామపక్ష ప్రజాస్వామ్య పార్టీలు అంగీకృత కార్యక్రమ ప్రాతిపదికపై జాతీయస్థాయిలో ఏకమై ఈ పరిస్థితిని ఎదుర్కోవాలని అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ కేంద్రకమిటీ విజ్ఞప్తి చేసింది.

లండన్ భూగర్భ రైల్వేలకంతరాయం

లండన్, జూలై 7

లండన్ పట్టణంలోని భూగర్భ రైల్వేలకు గత రాత్రి కొద్ది గంటలసేపు విద్యుత్ సరఫరా ఆగిపోయినందువల్ల 2.5 లక్షల మంది ప్రయాణీకులు చాలా అసౌకర్యాల నెదుర్కోవలసి వచ్చింది.

విద్యుత్ సరఫరా ఆగిపోయి, భూగర్భ రైల్వే సొరంగాలన్నీ చీకటి మయం కావడంతోటి స్త్రీలు, పిల్లలు ఎక్కడి కక్కడ మూర్ఛపడి [illegible]

టాటా జమీన్‌దారీల రద్దు

(4వ పేజీ తరువాయి)

నియోగించారు. ఈ భూములలోనే టాటా స్టీల్‌ఫ్యాక్టరీ ఉద్యోగులకు వసతిగృహాలు, ఆసుపత్రి, పాఠశాలలు, పార్కులు, గోల్ఫ్ గ్రౌండు వినోదాలయం, మార్కెట్లు, ఇది పరిశ్రమపోగా ఇంకా నెలకొల్పారు. మిగిలినభూమి 7730 ఎకరాలు యితర పరిశ్రమలకు లీజుకిచ్చారు.

లీజుదార్లలో (స్థానిక, విదేశాలకు చెందిన నెంబరు కొలువుదార్లతోసహా) ప్రభుత్వం, విద్యాసంస్థలు, క్లబ్బులు, సినిమాలు. ఇటుకకాల్చే భూములు ఎక్కువగా వున్నాయి. టాటాలు జమీందారుగా సగం భూమి మాత్రమే తాము వినియోగించుకుంటూ మిగతా భూమిని లీజుకు ఇచ్చిన విషయం విదితమే.

లీజుకు భూముల సంబంధాల చట్టం నుండి సెక్షన్ 2 ను తొలగిస్తే, టాటా ఉక్కు ఫాక్టరీకి ఎట్టి నష్టము సంభవించదు. అయితే టాటా అధికారం క్రింద నుండి యితర పరిశ్రమలను, అసంఖ్యాకులైన కౌల్దార్లను విముక్తుల్ని చేస్తుంది. ఇండియన్ స్టీల్ అండ్ వైర్ ప్రాడక్ట్స్, ఇండియన్ కేబుల్ కంపెనీ, వివిధ షాపుకీపర్లను, కౌల్దార్లను, సాక్చీమార్కెట్ వగైరాలను టిస్కో కంపెనీ జమీందారీలోనే వుంచాల్సిన అవసరం వుందా? పై భూములపై టిస్కో కంపెనీ జమీందారీ హక్కును రద్దుచేసినంత మాత్రాన, టాటా ఉక్కు ఫ్యాక్టరీకి ఎటువంటి ప్రమాదం సంభవించదని ప్రతి ఒక్కరికి తెలుసు.

తమ జమీందారీని రద్దుచేస్తే, సౌందర్యవంతమైన జంషెడ్‌పూర్ అసహ్యకరమైన వాడల్లాగానే తయారవుతుందని టాటాలు బెదిరిస్తున్నారు. జంషెడ్‌పూర్ నిర్వహణకు ప్రతియేటా మూడుకోట్ల రూపాయలవ్యయం చేస్తున్నట్లు చెప్పుకుంటారు. అదే వాస్తవం అయితే భవిష్యత్తులోకూడా ప్రతియేటా అంతమొత్తం ఖర్చుపెట్టేట్టు చెయ్యాలి. టాటాల జమీందారీని రద్దు చేసినప్పటికి టాటాలు మున్సిపాలిటీ పన్నుల నిమిత్తం పట్టణ పారిశుధ్యంకోసం పైమొత్తాన్ని జమ కట్టాలి. తమ పెత్తనం చెలాయించేరోజులు గతించాయని టాటాలు గుర్తించాలి. ఇక ముందు తమ ప్రయోజనాల కనుగుణంగా పట్టాలు మార్పించలేమని, కాంగ్రెసు ప్రభుత్వంలో తమ బంట్లుగా వ్యవహరించిన వారు కేంద్ర నేరనిరోధకశాఖ విచారణలో వున్న విషయాన్ని టాటాలు గుర్తించడం మంచిది.

(మెయిన్ స్ట్రీం సౌజన్యంతో)

రేడియో

శుక్రవారం జూలై 10
శక 1892 ఆషాఢ 19

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. దేవీ స్తుతి, నాట్-ఇ-నబి: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గం; 7.40 చిత్ర తరంగిణి: 8.00 హిం. వా: 8.15 ఆం వా: 8.30 'యువభారతి'; 9.00 హైదరాబాద్ రిలే: 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ప్రాథమిక పాఠశాలలకు; 12.05 చిత్ర తరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 తరుణీ మండలి - స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా: 1.40 [illegible]; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. వి. కనకదుర్గ; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతము; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 చిత్ర తరంగిణి; 7.00 తె. వా: 7.15 పంట సీమలు: 7.45 యువ భారతి: 8.15 మన నాటక దాదాలు - రాజ్యాంగ పట్టము ప్రసంగం; 8.30 వాద్య బృందం; 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 రూపకం: 9.30 హై. రిలే: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.25 వందేమాతరం: 6.30 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 స్వరవల్లరి: 7.45 స్మృతిమాల: 7.55 సూక్తిముక్తావళి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వి. రిలే: 9.00 కాంత సుబ్రహ్మణ్యం - గానం: 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ప్రాథమిక పాఠశాలలకు. 12.05 ప్రసార సమాప్తి.

12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమం: 1.30 ఆం. వా 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, 2.10 మాధ్యమిక పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

V. I. LENIN
COLLECTED WORKS
(IN FORTYFIVE VOLUMES)

Five new volumes have been planned additionally containing work of Lenin hitherto unpublished in English.

On the occasion of the centenary of V. I. Lenin' birth Progress Publishers, Moscow, offers COLLECTED WORKS OF V I. LENIN IN FORTYFIVE VOLUMES in English which include most of the writtings of the great leader of the international working class movement.

Each volume contains app. 650 pages — Price Rs. 1-70 Per volum)

★

Centenary year is the appropriate occasion to possess all the volumes of LENIN COLLECTED WORKS.

Postage Extra — Order with

★

VISALAANDHRA PUBLISHING HOUSE
Eluru Road Centre, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar HYDERABAD.

ADMARK



ఎక్కువ పంటలు పండించే వెంకటేశం తన గొప్పతనాన్ని చెప్పుకోడు. అంతా పొలం చలవ, గ్రోమోర్ చలవ అంటాడు. వెంకటేశం గ్రోమోర్‌ను ఎంతో మెచ్చుకుంటాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాటి ఎక్కువ పండింపండి.

గ్రోమోర్ ఎరువులు గుల్ల గుల్లగా వుండం వల్ల, చల్లడానికి, మొక్క-మొక్కకు వేయడానికి, గొఱ్ఱుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచీ ఎరువు అని అడక్కండి, గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0
కోరమాండల్ ఫెర్టిలైజర్స్

పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూదేవే-పొట్టనింపరా భూదేవికి గ్రోమోర్‌తో

చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
CF-10 Tel

విశాలాంధ్ర

1970 జూలై 9 గురువారం

ఆస్పత్రుల పరిస్థితి

మన రాష్ట్రంలోని ఆస్పత్రుల పని తీరుపై ఎవ్వరూ సంతృప్తి ప్రకటించడానికి సాహసించరు. కారణం వాటిని అస్తవ్యస్తంగా నిర్వహించడం.

ఇటీవల వరకూ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేసిన హషిం అలీఖాన్ అధ్యక్షతన నియమింప బడిన సంఘం ఈ సమస్యపై తన నివేదికను సమర్పించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని, విశాఖపట్నంలోని కె. జి. ఆస్పత్రిని సందర్శించిన యీ సంఘం కొన్ని సిఫార్సులు చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం యీ నివేదిక ఆధారంగా, ప్రభుత్వ ఆస్పత్రులను క్రమబద్ధంగా, నైపుణ్యంతో నడిపించడానికి కొన్ని నిర్ణయాలు చేసింది.

మామూలుగా యిచ్చే ఎర్రనీళ్ళు (మిక్చర్) బదులు పిల్స్, మాత్రలు యివ్వడం, రోగులను చూసేందుకు వచ్చే వారిని రోజుకు యిద్దరికి మాత్రమే అనుమతి యివ్వడం, సివిల్ సర్జన్లు, సివిల్ అసిస్టెంటు సర్జన్లను, వారి స్వంత జిల్లాలలో కాక యితర ప్రాంతాలలో నియమించడం, వైద్య సంస్థలలోని సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగుల బదిలీలు, నియామకాలకు సంబంధించి ఒకే యూనిట్ పద్ధతిని ప్రవేశ పెట్టడం మొదలైనవి.

ప్రభుత్వం ఎన్ని నిర్ణయాలు చేసినా అమలు పరచడం ముఖ్యం.

కడుపునిండా కూడు, వంటినిండా గుడ్డకు నోచుకోని ప్రజలు పౌష్టికాహారాన్ని అరగించే స్థితిలో లేరు. దుర్భర దారిద్ర్యం, అనారోగ్యానికి, వ్యాధులకు "శ్రీ నిలయం" వంటిది. ఎప్పుడు యెలాంటి వ్యాధి ప్రబలుతుందో చెప్పలేం. దానికి ఏ దురదృష్టవంతుడు బలిఅవుతాడో వూహించలేము.

ఇలాంటి పరిస్థితులలో ప్రజలకు రక్షణ కవచాలుగా ఆస్పత్రులు పనిచేయడం వాటివిధి. సేవాధర్మం ఆశయంగా వుంచుకోవడం పవిత్ర కర్తవ్యం.

సివిల్ సర్జన్లు సివిల అసిస్టెంటు సర్జన్లు యితర సిబ్బంది, పనితీరు సంతృప్తికరంగా లేదని హషిం అలీఖాన్ సంఘం తన నివేదికలో తెలిపింది. ఆస్పత్రులకు ఆలస్యంగా రావడమే గాకుండా, నిబంధనల ప్రకారం చేయవలసిన డ్యూటీ గూడా చేయడంలేదని విమర్శించింది.

ఆస్పత్రుల పనితీరు సంతృప్తిగా లేదంటే దానికి ప్రభుత్వమే సంజాయిషీ యిచ్చుకోవాలి.

ఆస్పత్రులకు అవసరమైన ఆర్థిక వ్యయం చేకూర్చుతున్నదా? ఆధునికమైన పరికరాలు అమర్చుతున్నారా? రోగులకు సరిపడా వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నారా? కూలీనాలికి వెళ్ళే అనేక మంది ఔట్ పేషంటులను త్వరగా పంపేందుకు తగు ఏర్పాట్లుచేసిందా?

సర్జన్లకూ, యితర వైద్యసిబ్బందికీ తగుమాత్రం జీతం యిస్తున్నారా? పట్టణ ప్రాంతాల సంగతే ఇలా వుంటే గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు మరీ దారుణంగా వున్నాయి.

గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళాలంటే డాక్టర్లు అధికభాగం అంగీకరించడం లేదని, అక్కడ పనిచేయడం హీనంగా పరిగణిస్తున్నారని గ్రామాలకు వెళతామని హామీయిచ్చే వారికి వైద్య కళాశాలలో సీట్లు యివ్వాలని, కేంద్ర ఆరోగ్యమంత్రులు, కె. కె. షా, శ్రీ బి. యస్. మూర్తి యిటీవల సూచించారు.

ఈ నిర్ణయాలు అమలు జరగాలంటే ఆస్పత్రి సిబ్బంది, ఉద్యోగులు, వైద్యులు, తదితరుల సహకారాన్ని పొందేవిధంగా ప్రభుత్వం కృషిచేయాలి. అప్పుడే ఫలితం లభిస్తుంది.

ముహాసలపరిశ్రమలో రానున్న సంక్షోభం

రాజమండ్రి ముహాసలపరిశ్రమ కార్మికులనిరసన

రాజమండ్రి, జూలై 8

బ్రూసిలిల్ (మూసల) పరిశ్రమకు కావలసిన ముడిసరుకులు సప్లయి చేసిన యెడల భారతదేశమునకు కావలసిన మూసల సప్లయి చేయుటయేగాక ఇతర దేశాలకు సప్లయి చేయు అవకాశం గలదు, కాని ఇతర దేశాలతో కలిసి మూసల కంపెనీలు పెద్దఎత్తున పెట్టుటకు నిర్ణయించినట్లు తెలుస్తూంది. ఇదే జరిగితే చిన్న మధ్యతరగతి మూసల పరిశ్రమలు మూతపడే అవకాశముందని రాజమండ్రి బ్రూసిలిల్ లేబర్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది.

రాజమండ్రి బ్రూసిలిల్ లేబర్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం జూన్ 30 వ తేదీ శ్రీ పప్పుల మునలయ్య అధ్యక్షతన జరిగింది.

దేశంలోని చిన్న, మధ్య తరగతి మూసల పరిశ్రమలు మూతపడితే నిరుద్యోగ సమస్య ఎదురౌతుందని కాన విదేశాలతో కలిసి ఈ రంగంలో పరిశ్రమలు స్థాపించేదానికి బదులు చిన్న మధ్య తరగతి పరిశ్రమలను అభివృద్ధి పర్చాలని, వాటికి కావాల్సిన ముడి సరుకు అందచేయాలని ఆ తీర్మానంలో కోరారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోమార్క్సిస్టుల అవలంబించిన, చీలిక సిద్ధాంతాన్ని విరమిస్తూ తీర్మానం చేశారు.

బడ్డీకొట్ల తొలగింపు

ఆపాలని రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టుపార్టీ డిమాండ్

రాజమండ్రి, జూలై 8

రాజమండ్రి మున్సిపల్ ఏరియాలో బడ్డీకొట్లను విచక్షణారహితంగా తొలగించాలని మున్సిపల్ సెక్రటరీ తీసుకున్న నిర్ణయంఆపు చేయాలని రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీ సమావేశం కోరింది.

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టుసమితి జనరల్‌బాడీ సమావేశం జూలై 3 వ తేదీన జరిగింది. పట్టణసమితి కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముక్కపూడి సూర్యనారాయణ రాజకీయ నివేదిక యిచ్చారు.

మార్క్సిస్టుల విచ్ఛిన్నకర విధానాలను ఆ రిపోర్టులో ఆయన వివరించారు.

బడ్డీకొట్ల విషయమై నిర్ణయాలు తీసుకొనుటకు మున్సిపల్ అధికార్లతోను, కౌన్సిలర్లతోను, బడ్డీకొట్ల ప్రతినిధులతోను ఒక కమిటీవేసి, ఆ కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవాలని కూడా ఈ సమావేశం కోరింది.

జె. ఆర్. డి. టాటా జమీందారీ రద్దు

బీహారు భూసంస్కరణల చట్టం (1950 లోని నిబంధన 2 బి. ని జూన్ 22 వ తేదీన తొలగించడం ద్వారా, టాటాల జమీందారీ ప్రయోజనాలను బీహారు శాసనసభ రద్దు చేసింది.

1950 బీహారు భూసంస్కరణల చట్టంలో నిబంధన 2 బి. లేదు. కాని. సింగ్‌భూమ్‌లోని అడిషనల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ కమీషనర్ల కోర్టులు 18 గ్రామాలలో టాటాలకు జమీందారీ హక్కులు గలవనీ, ఆ హక్కులు 1950 భూసంస్కరణల చట్టంతో, ప్రభుత్వానికి దఖలుపడ్డాయనీ తీర్పు యివ్వడంతో, బీహారు ప్రభుత్వం టాటాల జమీందారీ ప్రయోజనాలను, బీహారు భూసంబంధాల చట్టంనుండి మినహాయించే నిమిత్తం 1960 చట్టంలో సెక్షను 2 బి ని ప్రవేశ పెట్టింది.

చిన్న, పెద్ద జమీందారీలు అన్నీ రద్దు చేయబడిన 20 సంవత్సరాల తర్వాత కూడా టాటాల జమీందారీ యింకా ఎలా మిగిలివుంది? టాటాలు యీ ప్రత్యేక హక్కును ఎలా సంపాదించగలిగారు? టాటాల జమీందారీ భూములను చట్టంనుండి మినహాయించే నిమిత్తం, ప్రభుత్వ చట్టంలోని సమానత్వ సిద్ధాంతం ఎలా కాలరాయబడింది? దేశంలోకెల్లా టాటాలు పెద్ద గుత్త పెట్టుబడిదారులు అవడంవల్ల, గత 20 సంవత్సరాలుగా యీ ప్రత్యేక అవకాశం కలగజేయబడింది. అపారమైన ఆర్థిక శక్తితో, బిర్లాలు వివిధ రూపాలలో తమ కబంధ హస్తాలను చాచుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ సంస్థలను తమ పిడికిలిలో పెట్టుకున్నారు. వారు తమకుగల యీ అపారమైన పలుకుబడితో, తమకు అనుకూలంగా ప్రభుత్వ చట్టాన్ని మార్చుకోగలిగారు. న్యాయస్థానాల స్వాతంత్ర్యానికి అడ్డుతగిలారు. శాసనసభ తమకు సాష్టాంగపడేట్లు చేసుకోగలిగారు. ఇంతవరకు టాటాలకు అంత పలుకుబడివుంది.

బెదిరింపులు

టాటాల జమీందారీ ప్రయోజనాలను రద్దు చేయాలని దరోగ్‌రాయ్ ప్రభుత్వం చేసిన నిర్ణయం, టాటాలకు, ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలలో ఒక మలుపు. ఇంత వరకు టాటాలు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను రద్దు చేస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయం వల్ల టాటాలకున్న కబంధహస్తాలలో ఒకహస్తాన్ని నరికి వేసినట్లు కాగలదు. ప్రభుత్వంతో సహా ప్రతి ఒక్కరి నుండి ప్రశంసలు పొందడానికి అలవాటు పడిన టాటాలకు యీ చర్య అమర్యాద కరంగావుంది. బీహారులో తమకు జమీందారీ భూములు లేవనీ, ఆ భూములు టిస్కో కంపెనీవనీ, తమ కంపెనీ హక్కుల రక్షణ కోసం అవసరమైతే కోర్టుకు కూడా వెళ్ళతామనీ జె. ఆర్. డి. టాటా బెదిరించారు.

18 గ్రామాలలోని భూములపై టాటాలకు ఎలాంటి హక్కు లేదని, సింగ్‌భూమ్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ కోర్టు 1958 జనవరి 4 నాడు ఆర్డరు జారీ చేసింది. ఈ ఆర్డరుపై 1959 సెప్టెంబరు 23 వ సింగ్‌భూమ్ డిప్యూటీ కమిషనర్ వద్ద అప్పీలుచేయగా, క్రింది కోర్టు ఉత్తరువు చెల్లుతుందనీ, 18 గ్రామాలలోని భూములు కలిసి ఎస్టేటు అవతాయనడంలో ఏ మాత్రం సందేహంలేదనీ డిప్యూటీ కమిషనర్ తీర్పు యిచ్చారు. ఆ భూములపై టిస్కో కంపెనీ [illegible] అనీ. అయితే ఆ హక్కులు 1956 జనవరి 1 వ తేదీనుండి బీహారు ప్రభుత్వానికి సంక్రమించాయనీ తెలిపారు.

తిరిగి యీ ఉత్తర్వునకు వ్యతిరేకంగా పాట్నా హైకోర్టులో టాటాలప్పీలు చేశారు. 1963 ఆగస్టు 1 వ తేదీన హైకోర్టు తీర్పు యిస్తూ, భూముల సేకరణ చట్టం క్రింద ప్రభుత్వ కార్యదర్శి యీ భూములను స్వాధీనం చేసుకున్నారనీ, 18 గ్రామాలలోను వాటిని కంపెనీకి బదిలీచెయ్యటం జరిగిందనీ, బీహారు భూసంబంధాల చట్టం సెక్షన్ 2 (I) ప్రకారం అవి ఎస్టేటు అవుతాయనీ, సెక్షన్ 2 (ఒ) మేరకు పెటీషనర్ (కంపెనీ) యజమాని అవుతాడనీ, బీహారు భూసంబంధాల చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన మేరకు ఆ 18 గ్రామాలలోని టాటాల భూములు బీహారు ప్రభుత్వానికి దఖలుపడ్డాయని తీర్పు యిచ్చింది. అయినప్పటికీ టిస్కో కంపెనీ తరపున కోర్టుకి వెడతానని జె ఆర్. డి. టాటా బెదిరిస్తున్నారు.

శ్రీ

జగన్నాథ్ సర్కార్

ఎస్టేటు వివరాలు

అయితే, యీ సందర్భంగా టాటాల జమీందారీ ఏ విధంగా ఏర్పడిందీ తెలుసుకోవడం ఆసక్తిదాయకంగా వుంటుంది. తమ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు టిస్కో కంపెనీకి భూమి అవసరమైంది. ధాల్‌భూమ్ ఎండికేటులిమిటెడ్‌కు 18 గ్రామాలలోగల భూములపై హక్కులను 1908 ఏప్రిల్ 15 వ తేదీ: టిస్కో కంపెనీ తనపేర బదిలీ చేయించుకుంది. కాని యీ భూములపైన కొన్ని హక్కులుగల కౌల్దార్లు, ప్రజలు వున్నారు. ఆ హక్కులతో సంబంధంలేని ఆస్తి తమకు కావాలని, ప్రభుత్వం వద్దకు వెళ్ళి ఆ ఆస్తులను సేకరించ వలసిందిగా కంపెనీ కోరింది.

అందుకు అనుగుణంగా, ప్రభుత్వం కొంతభూమిని సేకరించి, తమ ఫ్యాక్టరీకి అవసరం లేని భూములను తిరిగి ప్రభుత్వానికి దఖలుపరిచే షరతుపై, వాటిని కంపెనీకి యిచ్చింది

ఈ విధంగా 18 గ్రామాలలోని భూములను మూడువాయిదాలలో ప్రభుత్వం కంపెనీకి యిచ్చింది. ఆ కంపెనీకి 1912 వ సంవత్సరంలో కేవలం రు. 45,828 లకుమాత్రమే 3,483 ఎకరాలభూమి ఎకరం ఒకటింటికి రు. 13/-ల చొప్పున, 1919 లో రు. 12,35,345 లకు 7,203 ఎకరాల భూమి, ఎకరం ఒకటింటికి రు. 171-ల చొప్పున, తర్వాత మరూరు 5,015 ఎకరాల భూమి ఎకరం రు. 37/-ల చొప్పున రు.1,96,707లకు ధారాదత్తంచేయబడింది. ఆ విధంగా 18 గ్రామాలలోని భూములపై రు. 15 లక్షల కంటె తక్కువ మొత్తానికే టిస్కో కంపెనీకి పూర్తి యాజమాన్యపు హక్కు లభించింది. ఇక్కడే యిప్పటి జంషెడ్‌పూర్ ఏర్పడింది.

టిస్కో కంపెనీ 18 గ్రామాల్లోని భూములపై యాజమాన్యపుహక్కు సంపాదించి, అక్కడ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పిన అనంతరం వివిధ మోసపు పద్ధతులను అవలంబించి, జమీందారీహక్కు సంపాదించుకున్నారు. 22 సెప్టెంబరు 1950 న సింగ్‌భూమ్ డిప్యూటీ కమిషనర్‌యిచ్చిన జడ్జిమెంటులో అనేక వివరాలు వెల్లడిచేయబడ్డాయి

టాటాలకు పాదాక్రాంతమైన కాంగ్రెసు ప్రభుత్వం

న్యాయస్థానాలు, బ్రిటిష్ ప్రభుత్వం టాటాలకు అనుకూలంగా చట్టాలలో మినహాయింపులు ప్రవేశపెట్టి ప్రత్యేకహక్కులు కలుగచేయడానికి నిరాకరించినా, కాంగ్రెస్ పాలకులుమాత్రమే టాటాలకు పాదాక్రాంతులై, చట్టాలలోవారికి ప్రత్యేక హక్కులు కలుగచేశారు.

టిస్కో కంపెనీకి యిచ్చిన భూమి జమీందారీ భూమికాదనీ, అందుచేత ఆ భూములను భూసంస్కరణలచట్టం మేరకు స్వాధీనం చేసుకోడానికి వీలులేదనీ బీహారు శాసనసభలో 1952 జూన్ 13 న అప్పటి రెవెన్యూ మంత్రి శ్రీ కె. బి. సాహే చేసిన ప్రకటనను అడ్డం పెట్టుకుని, న్యాయస్థానాల్లో వాటినే తమ వాదనలలో వినియోగించుకుంటూ వచ్చారు. తర్వాత న్యాయస్థానాల్లో యిటువంటి ప్రకటనలవల్ల ప్రయోజనం లేదని గ్రహించి, కాంగ్రెసు పాలకులపై తమ పలుకుబడిని వుపయోగించి, బీహారు భూసంస్కరణలచట్టం క్రింద తమ జమీందారీ రద్దు చేయబడకుండా వుండే నిమిత్తం, ఆ చట్టంలో సెక్షన్ 2 (బి) ని ప్రవేశపెట్టేట్లు చేశారు.

అయ్యర్ కమిషన్ పరిశీలన కారణంగా, తమకు పనిముట్లుగా వినియోగపడే కాంగ్రెసు నాయకులు అధికారంలో లేకపోవడంతో టాటాలు ఎంతో బాధపడుతున్నారు. ఇప్పుడు వున్న పాలక కాంగ్రెసు తమ ఒత్తిడికి లొంగి, తప్పుడు పనులకు పూనుకున్నా, కమ్యూనిస్టులు వాటిని ఏ మాత్రం సాగనివ్వరు. దీనితో గత్యంతరంలేక టాటాలు తమ జమీందారీని రక్షించుకోడానికి బెదిరింపులకు, మోసాలకు పూనుకున్నారు.

కంపెనీ క్రింద ఎస్టేటులో సగం భూమే వినియోగం

టాటాల జమీందారీక్రింద జంషెడ్‌పూర్‌లోవున్న మొత్తం 15,703 ఎకరాలభూమిలోను పట్టణభూమిలో 7,730 ఎకరాల భూమినిమాత్రమే టిస్కోకంపెనీకి

(మిగతా 3వ పేజీలో)

ఇటీవల జరిగిన కందుకూరి వీరేశలింగం పంతులు 122 వ జయంత్యుత్సవం సందర్భంలో ఒక వితంతువివాహం, మరొకఅనాథ యువతికి రాజమండ్రిలో వివాహం జరిగినప్పటిదృశ్యం

కోర్కెలు పరిష్కారం కానిచో ప్రత్యక్ష కార్యాచరణ

హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ సిటీ కాలేజి బ్రాంచి హెచ్చరిక

హైదరాబాద్, జూలై 8

తమ కోర్కెలు తక్షణమే పరిష్కారం కానిచో విద్యార్థులు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోగలరని కాలేజీ అధికార్లను హైదరాబాద్ విద్యార్థుల యూనియన్ సిటీ కాలేజి బ్రాంచి హెచ్చరించింది.

ఈ బ్రాంచి సర్వసభ్య సమావేశం ఈనెల 5 వ తేదీన శ్రీ బి. ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు శ్రీయుతులు అజీజ్ పాషా, డి. వి. వి. ఎస్. వర్మ రాష్ట్రంలో విద్యార్థి సమస్యలను వివరించారు.

కాలేజి సిబ్బందిని వెంటనే పెంచాలని, కెమిస్ట్రీ గ్రూపుకు రెండవ లేబొరేటరీని తెరవాలని, ఆలస్యం జరగకుండా కాలేజీ మాగజైన్‌లు, బోనఫైడ్ సర్టిఫికెట్లు విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని; విశ్రాంతిగదులు, సీటుసౌకర్యాలు పెంచాలని. గత రెండు నెలలుగా యివ్వబడని స్కాలర్‌షిప్పులను (రాష్ట్ర మరియు కేంద్ర స్కాలర్ షిప్పులు) మంజూరుచేయాలని ఈ బ్రాంచి డిమాండ్ చేసింది.

శ్రీ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో 600 మంది విద్యార్థులున్న ఈ కాలేజీలో ఈ సంవత్సరం జూనియర్ కాలేజి ప్రారంభంతో విద్యార్థుల సంఖ్య 1300లకు పెరిగింది. కాని ప్రస్తుతమున్న సిబ్బందినే అధికారులు సర్దుబాటు చేస్తున్నారు. కాని ఈ సిబ్బంది ఏ మాత్రం చాలదు. కెమిస్ట్రీకి మరో లేబొరేటరీ లేనందున 40 మంది విద్యార్థులను కేటాయించవలసిన ఒక్కొక్క క్లాసులో 124మంది వెళ్లాల్సి వస్తున్నది అన్నారు.

గత సంవత్సరం మేగజైన్ ఈ సంవత్సరం కూడా యివ్వలేదు. గుర్తింపుకార్డులు యిప్పటివరకూ యివ్వని కారణంగా విద్యార్థులు లైబ్రరీ పుస్తకాలు తీసుకొలేరు. కనుక ఈ కాలేజీలో పై కోర్కెలను పరిష్కరించుకొనేందుకై హైదరాబాద్ విద్యార్థి యూనియన్ పోరాడవలసి వుందని శ్రీ ప్రభాకర్ అన్నారు.

తమ కోర్కెల సాధనకై విద్యార్థులలో ఐక్యత అవసరమని హైదరాబాద్ విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి సదానంద్, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ రామ నరసింహారావు అన్నారు.

శ్రీ బి. ప్రభాకర్ కన్వీనరుగా, శ్రీ పి. సత్యనారాయణ సహాయ కన్వీనర్‌గా 7 గురితో ఒక కమిటీ ఎన్నుకోబడింది.

శ్రీయుతులు జి. శివరాములు, అనంత రెడ్డి, ఆర్. సోమయ్య, నసీర్, హెచ్. నారాయణరెడ్డి యీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

మార్క్సిస్టుపార్టీ కార్యకర్త మృతి

కలకత్తా, జూలై 8

24 పరగణాలజిల్లా గారూలియాలో గత రాత్రి ఘర్షణ జరిగింది.

కొంతమంది ఫార్వర్డ్‌బ్లాక్ మద్దతుదార్లు, మార్క్సిస్టుపార్టీకి చెందిన వ్యక్తిని కొట్టి చంపారని పోలీసులు చెప్పారు.

ఆ సందర్భంగా నలుగురు వ్యక్తులు అరెస్టయ్యారు.

మార్క్సిస్టుల దాడి

ఇక్కడ ఆసన్‌సోల్‌కు దగ్గరలో అమృత నగర్ కాలరీలో నిన్న మార్క్సిస్టులు పెద్ద దాడి జరిపారు.

యస్. యస్. పి. కి చెందిన 6 గురు కార్మికులను తీవ్రంగా కొట్టారు.

చందాల వసూళ్ళలో వచ్చిన గొడవలవల్ల వీరి దాడికి తలపడ్డారు. యస్. యస్. పి. కార్యకర్తలు ఒక గదిలో వుండగా చూచి మార్క్సిస్టులు దాడిచేశారు. వారి దగ్గరున్న డబ్బు, విలువైన వస్తువులన్నీ దోచుకుపోయారని యస్. యస్. పి. యూనియన్ ప్రతినిధి చెప్పారు.

రాణీగంజ్ పోలీసులు వీరికోసం వెతికారు. ఎవ్వరూ దొరకలేదు. అరెస్టులేమీ జరగలేదు.

సోషలిస్టు పార్టీల సంయుక్త మహాసభ

ఐ. యస్. పి. అధ్యక్షుని హర్షం

కొచ్చిన్, జూలై 6

సోషలిస్టు ఐక్యతకై యస్. యస్. పి., పి. యస్. పి., ఐ. యస్. పి.ల సంయుక్త మహాసభ జరగాలన్న పీటర్ ఆల్వారిస్ సూచనను ఇండియన్ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరన్ నేడిక్కడ హర్షించారు.

బీహార్, పశ్చిమబెంగాల్‌లలో పి.యస్.పి. తిరుగుబాటు వర్గాలను కూడా ఈ మహాసభకు ఆహ్వానించాలని ఆయన అన్నారు.

సోషలిస్టు పార్టీలు అనుసరించవలసిన రాజకీయ పంథాను బట్టి సంయుక్త మహాసభ రూపొందించగలదని శ్రీ చంద్రశేఖరన్ అన్నారు.

చట్టా వ్యాపారంపై నిషేధం రద్దుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 7

గత సంవత్సరం జూన్‌లో షేర్ల చట్టా వ్యాపారంపై విధించిన నిషేధాన్ని తొలగించవలసిందిగా బొంబాయి, మద్రాసు, కలకత్తా స్టాక్ ఎక్ఛేంజీల ప్రతినిధులు నేడు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ వై. బి. చవన్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన బొంబాయి స్టాక్ ఎక్ఛేంజ్ అధ్యక్షులు శ్రీ దిరాజ్‌లాల్ మంగళ్‌లాల్ చర్చల అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తమ సమస్యలను సావధానంగా శ్రీ చవన్ విన్నారని అన్నారు.

ఈసమస్యపై ఏర్పాటుచేయబడిన కమిటీ సిఫార్సులపై ఆధారపడి చట్టావ్యాపారంపై విధించిన నిషేధంపై ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయించేదీ తెలియరాలేదు.

పాక్‌కు ఐ. రా. స. సహాయం

రోమ్, జూలై 7

లాహోర్‌లో నెలకొల్పబడిన ఆధునాతన పాలఫ్యాక్టరీ ఉత్పత్తిని అధికంగా పెంచటానికిగాను పాకిస్తాన్‌కు 2 కోట్ల 85 లక్షల రూపాయల విలువైన (38 లక్షల డాలర్లు) సహాయాన్ని అందజేయుటానికి ఐరాస ఆమోదించింది. ప్రపంచ ఆహార కార్యక్రమం క్రింద సహాయమిస్తారు.

గత కొద్ది సంవత్సరాలుగా పాకిస్తాన్ అంతటా నెలకొల్పబడుతున్న పాల ఫ్యాక్టరీలలాగే ఈ ఫ్యాక్టరీకూడా రోజుకు 10 వేల లీటర్ల పాలను తయారు చేస్తుంది. ఈఫ్యాక్టరీని అయిదేళ్ళలో రోజుకు 1 లక్ష 70 వేల లీటర్ల పాలు తయారుచేసే ఫ్యాక్టరీగా అభివృద్ధి పరచటం కోసం ఈ సహాయం ఇవ్వబడుతున్నది.

పాలను తిరిగి తయారు చేసేందుకు 5 వేలటన్నుల స్కిమ్ పాలు, 2 వేల టన్నుల వెన్నను ఐరాస పాకిస్తాన్‌కు సహాయంగా ఇస్తుంది. ఈ లాహోర్ ఫ్యాక్టరీకి యునిసెఫ్‌కూడా సహాయంగా ఐరాస 48 లక్షల 37 వేల 500 రూపాయల విలువైన యంత్రాలను, పరికరాలను సరఫరా చేసింది.

ఉపాధికల్పన అవకాశాలు పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 7

ప్రభుత్వరంగంలోను వ్యవసాయేతర పరిశ్రమలలోను మూడవ ప్రణాళికా కాలంలో ఉపాధి అవకాశాలు 5 శాతం పెరిగాయి.

అధికార అంచనాల ప్రకారం ఈ సంస్థలలో ఉద్యోగాలు చేసేవారి సంఖ్య 1961లో 120.9 లక్షలు వుండగా 1966 లో 154.6 లక్షలకు పెరిగింది.

అయితే 1966—69 సంవత్సరాలలో ఉద్యోగావకాశాలు గణనీయంగా తగ్గాయి. గత సంవత్సరం మాత్రం 2 శాతం పీట్లు పెరిగాయి.

సిండికేట్ నిర్ణయం: రాజాజీ హర్షం

మద్రాసు, జూలై 7

జాతీయ, ప్రజాతంత్ర శక్తుల సమీకరణకు పిలుపు ఇచ్చిన సిండికేట్ నిర్ణయాన్ని అభినందిస్తూ శ్రీ సి. రాజగోపాలాచారి తమ పత్రిక స్వరాజ్యలో ఒక వ్యాసం రాశారు.

మన దేశంలో రాజకీయాలు జాతీయ ప్రయోజనం నుంచి, పార్టీ ప్రయోజనాలకు దిగజారాయని, ప్రస్తుతం పార్టీ ప్రయోజనాల నుంచి వ్యక్తిగత ప్రయోజనాలకు దిగజారాయని, ఆ దుస్థితిని ఇకపై కొనసాగనివ్వకుండా రాజకీయాల స్థాయిని మళ్ళీ జాతీయ ప్రయోజనాల స్థాయికి పెంచాలని శ్రీ రాజాజీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

ప్రభుత్వ బంజరు భూములను, పెద్ద పెద్ద భూస్వాముల భూములను ఆక్రమించడానికి చేస్తున్న కమ్యూనిస్టుల ప్రయత్నాలను అరికట్టడానికి ఒక ఆర్డినెన్సును జారీచేయనందుకు ఆయన తమిళనాడు ప్రభుత్వాన్ని నిందించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్సును జారీ చేసిన రాజస్థాన్ ప్రభుత్వం పట్ల శ్రీ రాజాజీ తమ వ్యాసంలో హర్షం వ్యక్తం చేశారు.

సెంట్రల్ బ్యాంకు జాతీయమయ్యిందా?

న్యూఢిల్లీ, జూలై 7

ఇంతకీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయం చేయబడిందా? లేదా?

న్యూఢిల్లీ, జనపథ్‌లోని ఆ బ్యాంకు నుండి ఉత్తరమందిన తర్వాత ఒకాయనకు యీ ధర్మసందేహం వచ్చింది. కారణమేమిటంటే ఆయనకు అందిన కవరుమీద ఇలా వుంది. "సెంట్రల్ బ్యాంకు భారత ప్రైవేటు రంగంలోకెల్లా పెద్దది"

ఆయనకి అనుమానం రావడానికి అదొక్కటే కారణంకాదు. పైనినాదంప్రక్కనే 1970 జూలై 3 అని ఫ్రాంకింగ్ మిషన్ అచ్చువేసిన తేదీ వుంది.

కాని, 1969 జూలైలో సెంట్రల్ బ్యాంకుతో సహా 14 పెద్ద బ్యాంకులు జాతీయం చేయబడ్డ విషయం అందరికీ తెలిసిందే!

కొల్హాపూర్‌లో 'బంద్' పాటింపు

కొల్హాపూర్, జూలై 7

వివిధ రాజకీయపార్టీలు ఇచ్చిన 'కొల్హాపూర్ బంద్' పిలుపు ననుసరించి కొల్హాపూర్‌లోని హోటళ్ళు, దుకాణాలు నేడు పూర్తిగా మూసివేశారు

జూలై 4 వ తేదీన మంత్రి మండలికి (మహారాష్ట్ర) రాజీనామా యిచ్చిన శ్రీ డి. యస్. దేశాయ్‌ను బలపరుస్తూ వివిధ రాజకీయ పార్టీలు కొల్హాపూర్ బంద్‌కు పిలుపు ఇచ్చాయి.

కొల్హాపూర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ దినకర్‌రావు యాదవ్, పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ నాయకులు శ్రీ కేశవరావ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పోవట్‌రావ్‌లు బంద్‌కు సంయుక్త పిలుపు ఇచ్చారు.

పట్టణంలోని కొన్ని పాఠశాలలు, కళాశాలలను కూడా మూసివేశారు. ముందు జాగ్రత్తదృష్ట్యా, పట్టణంలోని కీలక ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇజ్రాయిల్ ఆరోపణకు అరబ్ ఖండన

సోవియట్ వైమానికుల విషయమై

కైరో, జూలై 7

అరబ్ రక్షణ విమానాలను సోవియట్ వైమానికులు నడుపుతున్నారని ఇజ్రాయిల్ నుండి వెలువడిన వార్తను అరబ్ అధికార పత్రిక అల్ అహ్రాం నేడు ఖండించింది.

ఇజ్రాయిల్ ఆరోపణ

అరబ్‌లో విమాన విధ్వంసక శామ్-3 మిసిలీలను సోవియట్ యూనియన్ నెలకొల్పిందని ఇజ్రాయిల్ ప్రధాన సైన్యాధ్యక్షులు జనరల్ కెయిమ్‌బార్‌లెవ్ అన్నారు. అత్యంత ఆధునాతనమైన శామ్-3 మిసిలీలను, శామ్-2 మిసిలీలతో విమాన విధ్వంసక ఏర్పాట్లను సోవియట్ నిపుణులు నిర్వహిస్తున్నారు.

సూయజ్ కాల్వ మండలంలో ఇజ్రాయిల్ యుద్ధ విమానాల రాకపోకలను నిరోధించేందుకు తద్వారా ఇజ్రాయిల్‌పై ఈజిప్టు సైనిక కార్యకలాపాలు పెంచుకోటానికి వీలు కల్పించేందుకు ఈ విమాన విధ్వంసక ఏర్పాట్లు జరుగుతున్నాయని జనరల్ బార్‌లెవ్ ఆరోపించారు.

సోవియట్ రుమేనియా మైత్రీ ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 7

రుమేనియా రాజధాని బుఖారెస్టులో కొత్త మైత్రీ ఒప్పందంపై సోవియట్-రుమేనియాలు నేడు సంతకాలు చేశాయి.

నర్సాపురం టీచర్ల బకాయి సమస్య

విద్యామంత్రికి మెమోరాండం

నర్సాపురం, జూలై 8

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాల్టీలో టీచర్ల జీతాలు ఏప్రెల్‌నెల నుండి ముట్టడంలేదు.

గత ఫిబ్రవరి-మార్చి నెలల్లో 22 రోజుల పాటు రిలే నిరాహారదీక్ష కార్యక్రమం ఉపాధ్యాయులు నిర్వహిస్తే ఆరునెలలనుండి బకాయిపడిన జీతాలు మార్చినెల అఖరుకు యిచ్చారు.

తిరిగి ఇప్పటికి నాల్గు నెలల జీతాలు బకాయి పెరిగింది ఈ టీచర్ల జీతాల సమస్య "సీతమ్మ శోకం" లాగా వున్నదని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నర్సాపురం జూలై 4 వ తేదీన వచ్చినపుడు మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖులు కలిసి, గ్రాంట్లు త్వరగా యిప్పించాలని కోరారు.

మున్సిపల్ టీచర్ల సంఘం తరపున, రేట్ పేయర్స్ సంఘం తరపున విడి విడిగా మంత్రికి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది.

మున్సిపల్ టీచర్ల జీతాల సమస్య శాశ్వతంగా పరిష్కారానికి ప్రభుత్వంపూనుకోవాలని, సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలు వేయకుండా ప్రభుత్వ ఉత్తర్వులను సైతం మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేసినందున కోర్టులో అయిదు దావాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం కలగజేసుకొని సీనియారిటీ అమలు జరపకపోతే "పెన్షన్" నష్టానికి టీచర్లు గురవుతారని తమ మెమోరాండంలో ఉపాధ్యాయులు వివరించారు.

నర్సాపురం గవర్నమెంటు బాలికల హైస్కూలు హెడ్ మిస్ట్రెస్‌ను వెంటనే బదిలీ చేయాలనీ, ఆమె టీచర్లతో సరిగా ప్రవర్తించడంలేదని, నిత్యం తగవులు వస్తున్నదని యిందువలన స్కూలు అభివృద్ధి దెబ్బ తింటున్నదనీ బాలికల హైస్కూలు సలహా కమిటీ సభ్యులతోసహా పలువురు మంత్రిగారికి నివేదించారు.

పోర్టబుల్ హెలికాప్టర్

న్యూఢిల్లీ, జూలై 7

పోర్టబుల్ హెలికాప్టర్ నొకదానిని సోవియట్ నిపుణులు తయారుచేశారు. దీని బరువు కొద్ది కిలోగ్రాములే వుంటుంది.

నేలమీదనుండి ఒక బటన్‌నొక్కగానే అది ఆకాశంలోకి వెళ్ళిపోతుంది.

"యూకేరివ్యూ" యీ విషయాన్ని ప్రకటించింది.

కాంబోడియాకు అమెరికా సాయం

రోజర్స్ పునరుద్ఘాటన

సైగాన్, జూలై 7

కాంబోడియా ప్రభుత్వ రక్షణకు కావలసిన చర్యలు అమెరికా తీసుకోగలదని అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్ నేడు పునరుద్ఘాటించారు.

ఆయన సైగాన్ నుండి బయలుదేరుతూ ఈ విషయం వెల్లడించారు. రెండు రోజుల పాటు ఇక్కడ దక్షిణవియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం ఆయన బయలుదేరారు.

విమానాశ్రయంలో రోజర్స్ పత్రికల వారితో మాట్లాడారు. న్యాయసమ్మతంగా హామీయగలిగిన ఆర్థిక, సైనిక సహాయాల గూర్చి తాము ఆలోచిస్తున్నామన్నారు.

రోజర్స్ నిన్న ముందు కార్యక్రమం లేకుండానే కాంబోడియా విదేశాంగ మంత్రి కౌన్‌విక్‌తో మంతనాలు జరిపారు. అమెరికా ఇచ్చే ఆయుధసహాయం, చిన్న ఆయుధాలు, మోర్టార్లు, రాకెట్లవరకే వుంటుందని ఆయన పత్రికలవారికి చెప్పారు.

సహాయ కార్యక్రమాల వివరాలింకా రూపొందించబడలేదని ఆయన అన్నారు.

అయితే అమెరికా తన దూరప్రాచ్య స్నేహ దేశాలకు, యుద్ధంతో చుట్టుముట్టబడిన కాంబోడియా ప్రధాని లాన్‌నాల్ ప్రభుత్వాన్నిరక్షించేందుకు అవసరమైన సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

రోజర్స్ వ్యతిరేక ప్రదర్శనలు

టోక్యో, జూలై 7

అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్స్ నేడిక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ 3 రోజులపాటు పర్యటిస్తారు.

విమానంనుండి దిగిన వెంటనే రోజర్స్ చుట్టూ గట్టి సైనిక సిబ్బంది కాపలా పెట్టబడింది. యుద్ధ వ్యతిరేకప్రదర్శకులనుండి రోజర్స్‌ను రక్షించడానికి ఇంకా అనేక కట్టుదిట్టాలు చేయబడ్డాయి.

టోక్యో ఇంటర్నేషనల్ విమాన స్థావరం చుట్టూ పూర్తిగా దిట్టమయిన పోలీసు రక్షణ ఏర్పాటు చేయబడింది.

మావో అనుకూల గెరిల్లా ఉద్యమకారులు దాడి చేయగలరని ఈ రక్షణ ఏర్పాటు చేశారు.

అమెరికా-జపాన్ సైనిక ఒప్పందాన్ని గత నెలలో పునరుద్ధరించినందుకు నిరసనగా వారు రోజర్స్‌పై దాడి చేయడానికి పథకం వేస్తున్నారని పోలీసులు ఈ చర్య తీసుకొన్నారు.

రోజర్స్ రాకముందు విమానాశ్రయం వద్ద వందలాది జిరోటిస్టులు బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శనలు జరిపారు. అయితే అల్లర్లేమి జరగలేదు.

హైదరాబాద్‌లో

త్వరలో మైక్రోవేవ్ డివిజన్ ఏర్పాటు

హైదరాబాద్, జూలై 8

మైక్రోవేవ్ పరిశోధ యంత్రాలను, విడి భాగాలను తయారు చేసేందుకు యిక్కడ త్వరలోనే ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌లో మైక్రోవేవ్ డివిజన్‌ను ఏర్పాటు చేయనున్నారు.

బాబా అణుపరిశోధనా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ డివిజన్‌లోని కంప్యూటర్ యూనిట్‌ను హైదరాబాదుకు మార్చిన అనంతరం దానిని టి. డి. సి. 12 కంప్యూటర్లను తయారుచేసేందుకు కంప్యూటరు డివిజనుగా రూపొందించారు.

మొదాదికి 10 సాధారణ, 10 అంకెల కంప్యూటర్లను తయారు చేయాలనే లక్ష్యాన్ని రూపొందించారు.

రు 125 లక్షల మేరకు ఉత్పత్తి సాధనా లక్ష్యాన్ని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ యేర్పరిచింది. 1969-72 లో రు 93 లక్షల అమ్మకాలు చేయాలని నిర్ణయించింది. గత మొదాదిలో రు 80.92 లక్షల మేరకు ఉత్పత్తిని సాధించి రు 31.53 లక్షల అమ్మకాలు చేయడం జరిగింది.

త్రైపాక్షిక చర్చలు:
కలకత్తా రేవు సమ్మెపై

న్యూఢిల్లీ, జూలై 7

కలకత్తా రేవు కార్మికుల సమ్మెను విరమింప చేసేందుకుగాను త్రైపాక్షిక సమావేశం జరుగుతున్నది.

నిన్న చర్చల అనంతరం సంప్రదింపులు అసంపూర్ణంగానే ముగిశాయని, నేడుకూడా కొనసాగుతాయని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

విదేశీ మార్కెట్లు చాలా ఎక్కువగా నష్టపోతున్న దృష్ట్యా సమ్మెను విరమించాల్సిందిగా కేంద్రకార్మికశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ త్రైపాక్షిక సమావేశం శ్రీ సంజీవయ్య కృషితోనే జరుగుతున్నది. కలకత్తా రేవుగుండా జరిగే విదేశీ వాణిజ్యం సమ్మె మూలంగా దెబ్బతిందని శ్రీ సంజీవయ్య తెలిపారు.

నిన్న జరిగిన సమావేశం- వివిధ పక్షాల ప్రతినిధులు వివాదం విషయమై తమ తమ ప్రతిపాదనలను ఉంచారు.

శ్రీ సంజీవయ్యతోబాటు స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్, డిప్యూటీ మంత్రి శ్రీ విశ్వనాథరాయ్, పోర్టు కమిషనర్ల అధ్యక్షులు శ్రీ సేనగుప్త, అఖిలభారత రేవు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మఖన్ ఛటర్జీ, నదీరవాణా సంఘాల, భారత జౌళిమిల్లుల సంఘ అధ్యక్షులు శ్రీ ఆజాద్ ప్రభృతులు నిన్నటి సమావేశంలో పాల్గొన్నారు.

నేడు జరిగే సమావేశం కార్మిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి, పోర్టు కమిషనర్ల అధ్యక్షుల సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షునికి మాత్రమే పరిమితమౌతుంది.

కాందిశీకుల తరలింపు

న్యూఢిల్లీ, జూలై 7

ప్రస్తుతం భారత్ - పాక్ సరిహద్దుకు చేరువనున్న తూర్పు పకిస్తాన్ కాందిశీకులను సరిహద్దుకు దూరంగానున్న శిబిరాలకు పంపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు కోరారు.

ఈ వారాంతంలో పశ్చిమ బెంగాల్‌లోని బషీర్‌హట్, తాకి, హస్నాబాద్‌ల వద్ద గల చిన్న కాందిశీక శిబిరాలను ఆయన సందర్శించారు. గత కొద్దిరోజులుగా ఈ శిబిరాలలో ఉన్న 30 వేల మంది కాందిశీకులను తరలించిన పద్ధతిపై ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ప్రతిరోజూ 600 నుంచి వేయి మందివరకు వస్తున్న కాందిశీకులు సరిహద్దుదాటి వీలైన చోటును ఆక్రమిస్తున్నారని, ఏక్షణంలోనైనా దురదృష్టకర ఘటనలు జరుగవచ్చునని ఆయన చెప్పారు.

అందుచేత కాందిశీకులను సరిహద్దుకు దూరంగా శిబిరాలకు తరలించడం, ఆ తరువాత వారి పునరావాసాన్ని గురించి ఆలోచించడం అత్యంతావసరం అని ఆయన తెలిపారు.

ప్రధానిని కలుసుకొని తన అభిప్రాయాలను డా. సేన్ తెలుపనున్నారు.

పశ్చిమ బెంగాల్ పౌర, సైనిక అధికారుల చర్చలు

కలకత్తా, జూలై 7

జూలై 14, 16 తేదీలలో బెంగాల్ వ్యాపితంగా జరుగనున్న బంద్‌ల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడే సమస్యను గురించి సైనిక, పౌర అధికారుల ఉన్నత స్థాయి సమావేశం నేడు చర్చించింది.

ఈ సమస్యపై తిరిగి రేపు చర్చలు జరుగుతాయి. రేపటి సమావేశానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యస్. ధావన్ అధ్యక్షత వహిస్తారు.

జూలై 14 సమ్మెకుమార్క్సిస్టుపార్టీ నాయకత్వాన గల సంఘటన పిలుపు యిచ్చింది. జూలై 16న బంద్ జరుప వలసిందిగా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానగల 8 పార్టీల సంఘటన పిలుపు యిచ్చింది.

మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ
నాయక్ ఖండన

బొంబాయి జూలై 8

మహారాష్ట్ర మంత్రివర్గం నుండి ఇటీవల రాజీనామాచేసిన రెవిన్యూమంత్రి శ్రీ దేశాయ్ స్థానంలో అదనంగా మరొకరు నియమించబడే వార్తలను ముఖ్యమంత్రి శ్రీ నాయక్ నేడిక్కడ తిరస్కరించారు.

మంత్రివర్గ సమావేశానంతరం ఆయన పత్రికల వారితో మాట్లాడారు. త్వరలో పోర్టుఫోలియోలు ప్రస్తుతమున్న మంత్రులలోనే సర్దుబాటు చేయబడతాయని ఆయన చెప్పారు.

పోర్టుఫోలియోలలో పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరణ ఉండబోదని, ఎక్కడైనా అవసరమయిన మార్పులు జరగాల్సి ఉన్నాయని చెప్పారు.

మంత్రివర్గంనుండి శ్రీ దేశాయ్ రాజీనామాపై ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు. మేమిద్దరంకలసి 14 ఏళ్ళు పనిచేశాం. అందువల్ల మామధ్య ఒక సఖ్యత ఉంది. విభేదాలు ప్రారంభించాలని నేను కోరుకోనని శ్రీ నాయక్ అన్నారు.

జూలై 13న యస్. యస్. పి. పి. యస్. పి. చర్చలు

న్యూఢిల్లీ, జూలై 8

పి. యస్. పి., యస్. యస్. పిల విలీనం విషయమై ఆ రెండుపార్టీల నాయకులమధ్య జూలై 13న మూడవ దఫా చర్చలు జరుగుతాయి.

యస్. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ తయారుచేసిన పత్రం ఆ చర్చలకు ప్రాతిపదికగా ఉంటుంది. పి. యస్. పి. ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌భాసిన్ జార్జిఫెర్నాండెజ్‌లు గత వారంలో సమావేశమై చర్చలకు ప్రాతిపదికగా ఒక పత్రాన్ని ఫెర్నాండెజ్ తయారు చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ చర్చలలో పి. యస్. పి. తరపున శ్రీయుతులు నథ్‌పాయ్, ప్రేమ్‌భాసిన్, హెచ్. వి. కామత్, ద్వివేది ప్రభృతులు పాల్గొంటారు.

యస్. యస్. పి. తరపున శ్రీయుతులు కర్పూరీఠాకూర్, జార్జిఫెర్నాండెజ్, రామ్‌సేవక్‌యాదవ్, బి. యన్. మండల్, యస్. యం. జోషి, మధులిమాయే, రాజనారాయణ్ చర్చలలో పాల్గొంటారు.

బీహార్ ప్రభుత్వానికి పోటీ పి.యస్.పి. మద్దతు

పాట్నా, జూలై 7

బీహార్‌లో నూతనంగా ఏర్పాటైన పోటీ పి. యస్. పి. రాష్ట్రంలోని మిశ్రమ ప్రభుత్వానికి షరతులతోకూడిన మద్దతు నిస్తుంది.

ప్రభుత్వం ఘోషిస్తున్న కార్యక్రమాలు అమలుజరిపినంతకాలం మాత్రమే తమ పార్టీ మద్దతు నిస్తుందని పోటీ పి.యస్.పి. అధ్యక్షులు శ్రీ సూరజ్‌నారాయణ్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

అది గనక విఫలమయితే, మేము దాన్ని బహిర్గతం చేస్తాము. విమర్శిస్తాము. చివరికి వ్యతిరేకించగలము కూడా అని శ్రీ సూరజ్ నారాయణ్ చెప్పారు.

ప్రస్తుతం మాకు శాసనసభలో 9 మంది సభ్యుల మద్దతు వున్నది. ఇంకా సోషలిస్టు భావాలుగల నలుగురు లేక ఐదుగురుసభ్యులు చేరవచ్చునని ఆయన చెప్పారు.

యస్. యస్. పి. ఆర్. యస్. పి. ల విలీనం
కర్పూరీ ఠాకూర్ ఆశాభావం

పూర్ణియా, జూలై 7

ప్రజాస్వామ్యం, ప్రజల శ్రేయస్సుల దృష్ట్యా సోషలిస్టు ఫోరం నిర్మించేందుకు యస్. యస్. పి., ఆర్.యస్.పి. సోషలిస్టు పార్టీలు తక్షణమే విలీనం కావాలని, యస్. యస్. పి. చైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూర్ నేడిక్కడ అన్నారు.

పి. యస్. పి. - యస్. యస్. పి. విలీనంపై నాయకులు జరుపబోయే చర్చల్లో దృఢమైన నిర్ణయమొకటి వెలువడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

యస్. యస్. పి. సాగిస్తున్న భూ పోరాట ఉద్యమం గురించి ఆయన ప్రస్తావించారు. ఉద్యమ సందర్భంగా భూస్వాములు దాడులు జరిపితే 'ఎట్టి చర్యనైనా' తీసుకోమని తమ పార్టీ కార్యకర్తలకు సూచన లిచ్చామని ఆయన చెప్పారు.

భూస్వాములకు - భూమిలేని పేదలకు మధ్య పోరాటంలో భూస్వాములకే చాల లాభదాయకమైనది జరుగుతోంది. ఎందుకంటే శాంతిని నెలకొల్పేపేరిట ప్రభుత్వం వారికి సహాయం చేస్తోంది.

ప్రధాని నిర్వహించే శాఖలు

న్యూఢిల్లీ, జూలై 7

అన్ని సమస్యలపైన కేంద్ర ప్రభుత్వ విధానానికి సలహా లివ్వటం, వాటిపై అజమాయిషీ, హోంశాఖ, ప్రజా వ్యవహారాలు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, సరిహద్దు భద్రత శాఖలను ప్రధాని శ్రీమతి గాంధీ నిర్వహిస్తారు.

ఆమె నిర్వహించే ఇతర బాధ్యతలు ఈ క్రిందివిధంగా ఉంటాయి:

"సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల, జడ్జీల నియామకం, భాషా, అల్పసంఖ్యాకవర్గాల కమిషనర్ తదితర చట్టబద్ధ ఉన్నతాధికారుల నియామకం, మాజీ రాజాలు వారి కుటుంబాల వ్యవహారం, జమ్మూ కాశ్మీర్, కేంద్ర ఇంటలిజెన్సి బ్యూరో శాఖలను ఆమె నిర్వహిస్తారు.

ప్రధాని [illegible] కేంద్ర మంత్రుల బాధ్యతలు ఈ క్రింది విధంగా ఉంటాయి: ప్రస్తుతం స్టేట్ మంత్రిగా ఉన్న శ్రీమతి నందిని శతపతి జాతీయ సమైక్యత వ్యవహారాలను కూడా నిర్వహిస్తారు.

హోంమంత్రిత్వ శాఖ పని విషయమై ప్రధాని పని విభజన గావించారు. కొన్ని విషయాలను శ్రీ పంత్, శ్రీ మిర్ధాలు తాము పరిశీలించిన మీదట ప్రధానికి నివేదిస్తారు:

డిప్యూటీ మంత్రి శ్రీ కె. ఎస్. రామస్వామికి అప్పగించిన అంశాలలో దాదాపు మార్పేమీ లేదు. శ్రీ పంత్ ద్వారా ప్రధానికి నివేదించబడే వ్యవహారాలు: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, పార్లమెంటుకు ఎన్నికలు, నామినేషన్లు, రాష్ట్రాలలోని అత్యవసర పరిస్థితి, విచారణలు, అవార్డులు ఇతర సన్మానాలు, చీఫ్ కమిషనర్లు, లెఫ్టెనెంట్ గవర్నర్లు, రాష్ట్రపతి పాలన క్రింద రాష్ట్రాలు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఈశాన్య సరిహద్దులు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు.

సరిహద్దు తగాదాలు, జోనల్ కౌన్సిల్‌లు, పాండిచ్చేరి వీసాలు మంత్రుల రాజకీయ పెన్షన్లు, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, నిర్వాసితుల శ్రీ రామ్‌నివాస్‌మీర్ధా ద్వారా ప్రధానికి నివేదించబడే వ్యవహారాలు: తమను కోరుతూ వచ్చిన పిటిషన్లు గవర్నర్ల నియామకం, యు. పి. ఎస్. సి., అఖిలభారత సర్వీసులు.

శ్రీ మీర్ధా స్వయంగా నిర్వహించే శాఖలు: కేంద్ర అధికారభాష, భాషా మైనారిటీలకు రక్షణ, ఆయుధాల, లాటరీల, ఇతర కేంద్ర సర్వీసులు, నేర చట్టం, న్యాయశాఖ-కార్యవర్గ శాఖల విభజన, పరిపాలనా సంస్కరణల శాఖ.

శ్రీ కె. యస్. రామస్వామి శాఖలు: సర్వీసులలో ఉద్యోగాల రిజర్వేషను, అత్యవసర పరిస్థితులలో సహాయం, న్యాయ సంబంధమైన వ్యవహారాలలో పరదేశాలతో సంబంధాలు, సిబ్బంది నియామకం, రాజకీయ బాధితులు, యుద్ధసర్వీసు క్యాండిడేట్లకు ప్రత్యేక మినహాయింపు, కేంద్ర సచివాలయ భద్రతా సంస్థ, సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం, ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా సంస్కరణలు, గణాంక వ్యవహారాలు, జాతీయ ఉత్సవాలు.

మంత్రిత్వశాఖల నిర్వహణలో ప్రధానమైన విషయాలలో నిర్ణయాలు తీసుకొనే సమయంలో తమను కూడా సంప్రదించే ఏర్పాటు చేయాలని సహాయ డిప్యూటీ మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వారు ప్రధాని శ్రీమతి గాంధీని కలసి చర్చించినపుడు ఈ విజ్ఞప్తి చేశారు.

వారు గంటకు పైగా చర్చించారు. స్టేట్ మంత్రులనుకూడా ప్రధానితో చర్చించారు.

మత సామరస్యతకై విద్యాసంస్థల కృషి
విద్యామంత్రి వి.కె. ఆర్. వి. రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 8

విద్యా సంస్థలలో మత సామరస్యతను కాపాడుటకు విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న జాతీయ సమైక్యతా మండలులు వెంటనే కార్యాచరణకు దిగాలని కేంద్ర విద్యామంత్రి డా వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థినాయకుల, విద్యావేత్తల కమిటీ మూడు రోజుల సమావేశాన్ని ఆయన నేడు ప్రారంభించారు.

మత ఉద్రిక్తత పరిస్థితి విద్యా వేత్తల చేతులలో వున్నదికాని, విద్యా విహీనులైన ప్రజా సమూహంలో లేదని ఆయన అన్నారు.

జాతీయ సంక్షేమాన్ని కాపాడుటకు ప్రజా సమూహాల్ని ప్రభావితం చేయుటలో విద్యా వేత్తలు విఫలమైనప్పుడు విద్య నిరుపయోగం అయిందని లిఖిత పూర్వకంగా వ్రాసుకో వచ్చని ఆయన ఉద్ఘాటించారు.

విశ్వ విద్యాలయాలలో జాతీయ సమైక్యతా మండలులు పనిచేసే పరిస్థితిని గూర్చి ప్రస్తుత సమావేశం పరిశీలిస్తుంది.

పోస్టు ఆఫీసుల్లో 'నిరోధ్' అమ్మకం

హైదరాబాద్, జూలై 8

ఖమ్మంజిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పోస్టు ఆఫీసుల ద్వారా సంతాన నిరోధక తొడుగులు - 'నిరోధ్'లు అమ్మటం ప్రారంభమయింది.

జిల్లా కుటుంబ నియంత్రణ బ్యూరో జూలై నుండి ఈ అమ్మకం ప్రారంభించింది.

ఈ పథకం మేరకు, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ అమ్మకానికి 50 పోస్టు ఆఫీసు బ్రాంచీలు, సబ్ బ్రాంచీలను ఎన్నుకున్నారు. డీలర్ అధికార్లుగా పోస్టుమాస్టర్లు నియమించబడ్డారు.

వీరేంద్రపాటిల్ వైఖరిలో మార్పు?

బెంగుళూరు, జూలై 7

సిండికేట్‌ను అంటి పెట్టుకొనాలనే పట్టుదల తనకేమీ లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీవీరేంద్రపాటిల్ నిన్నరాత్రి ఇక్కడ జరిగిన ఒక సన్మాన సభలో ప్రకటించారు.

ఈ సన్మానసభ కొత్తగా కేంద్ర మంత్రివర్గంలో చేరిన శ్రీ హనుమంతయ్య గౌరవార్థం జరిగింది.

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని. ఏదో ఒక పార్టీలో శాశ్వతంగా వుండిపోవాలనే మొండిపట్టుదల తనకు లేదని ఆయన స్పష్టపరిచారు.

ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించ గానే కాంగ్రెసు బలపరుస్తున్న ముగ్గురు మంత్రులు, సభికులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

పార్టీల పట్ల గల అభిమానమైనా ప్రేమతో రాజకీయాలలో నైతికప్రమాణాలను దిగజార్చ కూడదని ఆయన అన్నారు.

అంధులు చదువుకునే యంత్రం

న్యూఢిల్లీ, జూలై 8

గుడ్డివారు చదువుకునేందుకు వీలు కలిగించే యంత్రాన్ని సోవియట్ ఇంజనీర్లు రూపొందించారు.

ఈ యంత్రం సాధారణమైన పుస్తకాలను గుడ్డివారి కోడ్‌లో కాస్త సునాయాసంగా అనువదిస్తుంది.

దీన్ని ఆపరేట్ చేయడం చాలసులభం. మనం చదివే అక్షరాల సంకేతాలను ఇది గుడ్డివారి కోడ్‌లోకి మారుస్తుంది. ఇలా మారిన అక్షరం లోహపు పలకంమీద ప్రత్యక్షమవుతుంది. మామూలు పుస్తకంలో వాక్యాలు చదివినట్టే దీనిమీదకూడా గుడ్డివారు చదువుతారు. ఒకలైను పూర్తవగానే కోడ్ పిడిక్స్ క్రిందికి నొక్కుతారు. మళ్ళీ ఒకలైను లోహ పలకంపై ప్రత్యక్షమవుతుంది. ఇలా వారెన్ని గ్రంథాలయినా సునాయాసంగా చదవగలరు.

ప్రతి నగరంలో పోలీసు కమిషనర్

న్యూఢిల్లీ, జూలై 8

నలభయివేల జనాభాకన్నా ఎక్కువవున్న అన్ని నగరాలలో పోలీసు కమిషనర్లను నియమించే పద్ధతిని చేపట్ట వలసిందిగా పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యయన బృందం సూచించింది.

బొంబాయి కలకత్తా మద్రాసు, హైదరాబాద్‌లలో పోలీసు కమిషనర్ల ఏర్పాటు పద్ధతి విజయవంతంగా పని చేస్తున్నదని పోలీసు పరిపాలనపై సమర్పించిన నివేదికలో అధ్యయన బృందం తెలియ చేసింది. ఈ పద్ధతిని అహ్మదాబాద్, పూనా, నాగపూర్, బెంగుళూరులకు విస్తృతం చేయుటం సమర్థనీయమేనని పేర్కొన్నారు.

ఈ పద్ధతిని ప్రధానమంత్రి, హోంమంత్రి ముఖ్యమంత్రులు అభినందించారని అధ్యయన బృందం తెలియచేసింది. నగరాలలో శాంతిభద్రతల పరిస్థితి త్వరగా క్షీణించే ప్రమాదం వున్న దృష్ట్యా స్వల్పకాలంలోనే తగుచర్యలు తీసుకునేందుకు మొత్తం బాధ్యతను కమిషనర్‌కు అప్పగించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

మహిళా జూనియర్ కాలేజీలో చేరుటకు బాలికల వైముఖ్యం

మచిలీపట్నం, జూలై 8

జూనియర్ కాలేజీలలో సీట్లకొరకు నేడు విద్యార్థిలోకం పడుతున్న ఇక్కట్లు అందరికీ తెలిసినవే. కాని మచిలీపట్నంలో పరిస్థితి భిన్నంగావుంది.

స్థానిక మహిళా [illegible] ప్రభుత్వ హైయ్యర్ సెకండరీ స్కూల్‌లో గత సంవత్సరం ప్రారంభించబడిన జూనియర్ కాలేజీలో సీట్లకు తగ్గట్టుగా విద్యార్థినులు చేరటం లేదట.

గత సంవత్సరం యీ మహిళా జూనియర్ కాలేజీలో కేవలం 28 మంది విద్యార్థినులు మాత్రమే చేరారు. మొత్తం 80 సీట్లు వున్నాయి. సైన్సు విభాగంలో రెండు కోర్సులు, హ్యూమనిటీస్ విభాగంలో రెండు కోర్సులు వున్నాయి.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి సుగుణ యీ విషయాన్ని వెల్లడించారు.

స్థానికంగా వున్న మూడు కళాశాలలలో జూనియర్ కాలేజి కోర్సులు వున్నాయి. అవి ఎప్పటినుండోవున్న కళాశాలలు అవటంవలన విద్యార్థినుల తల్లి తండ్రులు తమ కుమార్తెలను ఆ కళాశాలలలోనే చేర్చుటకు యిష్టపడుతున్నారు.

దీనితో మహిళా కాలేజి ప్రిన్సిపాల్ మిగతా కళాశాలల ప్రిన్సిపాల్‌కు యీ సంవత్సరం ఒక విజ్ఞప్తిచేశారు. విద్యార్థినులను చేర్చుకొనుటకు అంతత్వరగా అంగీకరించవద్దని ఆమె కోరారు.

వైద్యసీట్ల రిజర్వేషన్
గ్రామీణ ప్రాంతాల్లో సర్వీసు హామీయిచ్చినవారికి 5 శాతం కేటాయింపుకై నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 7

గ్రామీణ ప్రాంతాల్లో సేవచేసే వైద్య విద్యార్థులకు, వైద్య కళాశాలల్లో 5 శాతం సీట్లను రిజర్వు చేయాలని వైద్య విద్యా మహాసభ నేడిక్కడ సిఫార్సు చేసింది.

ఈ విషయం కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె కె షా నేడిక్కడ వెల్లడించారు. గ్రామీణ వైద్యులను తయారు చేసేందుకు వైద్యవిద్య పునర్వ్యవస్థీకరించబడాలనిఆయన అన్నారు.

ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన వైద్య విద్యా మహాసభ నేడిక్కడముగిసింది. అనంతరం శ్రీ షా పత్రికలవారితో మాట్లాడారు. గ్రామీణ, పట్టణవాసుల వివిధ ఆరోగ్య సమస్యలను బాగా అర్థం చేసుకున్నవాడే ప్రాథమిక వైద్యుడని ఆయన అన్నారు.

మహాసభకు 150 మంది ప్రతినిధులకు పైగా హాజరయ్యారు. ఇతర రాష్ట్రాలనుండి వచ్చే అభ్యర్థులకు వైద్యకళాశాలల్లో 5 శాతం సీట్లు రిజర్వు చేయాలన్న కమిటీ సిఫార్సును మహాసభ ఆమోదించింది. అయితే, ఈ రిజర్వేషన్, దామాషా ప్రాతిపదికగా జరగాలని నిర్ణయించింది.

వైద్య విద్యలో లైసెన్సుల, డిప్లొమా కోర్సుల పునఃప్రవేశాన్ని మహాసభ వ్యతిరేకించింది. యం. బి. బి. యస్. కోర్సు నాలుగున్నర సంవత్సరాలుండాలని, ఇందులో 18 మాసాల ప్రీక్లినికల్, 36 నెలల పేరాక్లినికల్ సర్వీసులు ఉండాలి. ఒక సంవత్సరం ఈ క్లినికల్ సూచనలను విధిగా స్వీకరించాలి. ఈ సంవత్సరంలో సగకాలం గ్రామీణ ప్రాంతాల్లో ప్రాక్టీసు పెట్టాలి.

విదేశీ విద్యార్థులకు151సీట్లు

దేశంలో 95 మెడికల్ కాలేజీల్లోని 302 రిజర్వుడు సీట్లలో 151 సీట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు కేటాయించబడ్డాయి. ఇవి విదేశాల నుండి వచ్చిన విద్యార్థులకు కేటాయించబడతాయి నేడి విషయం రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ బి. యస్. మూర్తి వెల్లడించారు. మిగిలిన 151 సీట్లు సైనిక సిబ్బందిలోని వారి పిల్లలు, విదేశీసంస్థల్లో పని చేస్తున్న కేంద్రప్రభుత్వాధికార్లు, కేంద్రపాలిత ప్రాంతాల విద్యార్థులు, మెడికల్‌కాలేజీలు లేని ప్రాంతాలవారికి కేటాయించబడ్డాయని ఆయన చెప్పారు.

ఆ రిజర్వేషన్లు వెనుకబడిన కులాల, జాతుల విద్యార్థులరిజర్వేషన్లుగాక అదనంగా ఏర్పరచినవి.

త్రిపక్ష కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు లేవట
శ్రీ వాజ్‌పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 8

జనసంఘ్, సిండికేటు, స్వతంత్రపార్టీల కూటమి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనటాన్ని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్ నేడు నిరాకరించారు.

అయితే కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు తమ పార్టీ జాతీయ, ప్రజాతంత్ర శక్తులతో సహకరించేందుకు సుముఖంగా వున్నదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

ఎటువంటి తరహా సహకారం వుండాలనేది, కార్యాచరణకు ముందు పరిశీలించవలసి వున్నదని పేర్కొన్నారు.

సిండికేట్ నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్‌తో నిన్న సంప్రదింపులు జరిపానని అన్నారు. సిండికేటు యిటీవలచేసిన రాజకీయ తీర్మానం ప్రతినొకదానిని శ్రీ దేశాయ్ తనకు అందచేశారని శ్రీ వాజ్‌పాయ్ తెలియచేశారు.

సిండికేటు తీర్మానాన్ని చండీఘర్‌లో సమావేశం కానున్న జనసంఘ్ కార్యవర్గం జనరల్ కౌన్సిల్ పరిశీలిస్తుందని అన్నారు.

ప్రధాని గృహం ముందు ధర్నా

న్యూఢిల్లీ, జూలై 8

సుమారు 20 మంది జనసంఘ్ కార్యకర్తలు ప్రధాని నివాసగృహం ముందు నేడు 12 గంటలకు ధర్నా ప్రారంభించారు. వీరికి పార్లమెంటు నాయకులు శ్రీ సోంధి నాయకత్వం వహిస్తున్నారు.

ఇళ్ళ స్థలాలు ఆక్రమించుకున్నవారికి వాటిపై యాజమాన్యం యివ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

ఝుగ్గిఝొంప్రీ (స్థలాలు ఆక్రమించుకున్నవారు)లకు ఆ స్థలాలపై యాజమాన్యం కొరకు జనసంఘ్ ప్రారంభించిన ఉద్యమంలో ఈ ధర్నా ఒక భాగం.

స్థలాలు ఆక్రమించినవారికి యాజమాన్యం ఇవ్వకుండా లీజుకివ్వాలని ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది.

జూలై 27వ తేదీన పార్లమెంటు ప్రారంభమవుతుంది. ఆరోజు పార్లమెంటు ఎదుట వారు ప్రదర్శన చేయగలరని శ్రీ సోంధి పత్రికల వారికి తెలిపారు.

శాసన మండలికి ఇద్దరుఎన్నిక

కర్నూలు, జూలై 8

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గంనుండి శాసన మండలికి జనసంఘ్ అభ్యర్థి శ్రీ సూర్యప్రకాశరెడ్డి ఎన్నికయారు.

ఈయన 3వ లెక్కింపులో నెగ్గారు. శ్రీ రెడ్డితో పోటీ చేసిన వారిలో రాష్ట్ర ఎన్. జి. వో. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు కూడా వున్నారు

తూర్పు రాయలసీమ పట్టభద్రులనియోజక వర్గం నుండి జరిగిన ఎన్నికలో శ్రీ రంగారెడ్డి మరల గెలిచారు. ఈయన కూడా జనసంఘ్ అభ్యర్థే. పోలింగ్ గత ఆదివారం జరిగింది.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులనియోజక వర్గంలో ఓట్లు కిందివిధంగా పోలయ్యాయి:

శ్రీ సూర్యప్రకాశరెడ్డి	2,980
శ్రీ ఎ. శ్రీరాములు	2,886
శ్రీ బుచ్చిరెడ్డి	1,240
శ్రీ టి. కె. ఆర్. శర్మ	402
నియోజకవర్గంలో మొత్తంఓట్లు	8,634
పోలయిన ఓట్లు	8,404
మురిగిపోయిన ఓట్లు	148

తూర్పురాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గంలో శ్రీ రంగారెడ్డి సమీప అభ్యర్థి జనార్దనరెడ్డిపై 174 ఓట్లమెజారిటీతో గెల్చారు.

జూలై 14న బెంగాల్ బంద్
8 పార్టీల నిర్ణయం

కలకత్తా, జూలై 8

జూలై 14వ తేదీన హర్తాళ్ జరపాలని కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానగల 8 పార్టీల ఐక్యసంఘటన నేడిక్కడ నిర్ణయించింది.

జూలై 18వ తేదీన హర్తాళ్ జరపాలని గతంలో నిర్ణయించారు. జూలై 20వ తేదీన హర్తాళ్ జరపాలని ముందు నిర్ణయించి తరువాత జూలై 14వ తేదీనే హర్తాళ్ జరపాలని మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన ఆరు పార్టీలు నిర్ణయించాయి.

పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి హర్తాళ్ తేదీకి ముందు మార్చాలని నిర్ణయించటం జరిగిందని 8 పార్టీల ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. మూడురోజులలోనే రెండు సార్లు బంద్ జరపటంవలన ప్రజలు అనేక యిబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని అంతేకాక రెండు బంద్‌లు సందర్భంగా ఘర్షణలు కూడ జరగవచ్చని ఆ ప్రతినిధి అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్
రద్దుకు మంత్రిత్వశాఖ విముఖత

న్యూఢిల్లీ, జూలై 8

జాతీయ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌ను రద్దుచేయగూడదని పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్ణయించిందని తెలుస్తున్నది.

ప్రభుత్వరంగ పరిశ్రమలకు చెందిన పార్లమెంటరీ కమిటీ కార్పొరేషన్‌ను రద్దుచేయాలని సూచించింది, కాని మంత్రిత్వ శాఖ యీ సూచనను ఆమోదించలేదు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ సరిగా పనిచేయుటలేదని. కేవలం సంప్రదింపుల సంఘంగా మిగిలి పోయిందని పార్లమెంటరీ కమిటీ భావించింది.

వివిధ ప్రాజెక్టులను స్థాపించుటకై సమాలోచనలు జరుపుటకు కార్పొరేషన్ వుండాలని మంత్రిత్వశాఖ భావించింది. స్వదేశ కార్పొరేషన్‌ను రద్దుచేసి విదేశీ సంస్థల సలహాలు తీసుకొనటంభావ్యం కాదని మంత్రిత్వ శాఖ భావించింది.

ఫ్రెంచి - భారత సంబంధాల మెరుగు

పారిస్, జూలై 7

ఉభయదేశాల మధ్య సహకారాన్ని ప్రత్యేకించి ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో పెంపొందించుకొనేందుకు జూలై 3 నుండి 6వ తేదీ వరకు ఫ్రెంచి, భారత్ ప్రతినిధి వర్గాలు జరిపిన చర్చల సందర్భంగా మార్గాలను పరిశీలించారని నేడిక్కడ విడుదలైన సంయుక్త ప్రకటన తెలిపింది.

ఫ్రెంచి-భారత్ దేశాల మధ్య సాగుతున్న సంప్రదింపుల క్రమం పరిధిలో ఈ చర్చలు జరిగాయి.

సంయుక్త ప్రకటనపై ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి హర్వేఆల్‌ఫండ్, భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌లు సంతకాలు చేశారు.

ఉభయ దేశాలమధ్య నెలకొన్న మైత్రీసాంప్రదాయాల పరిధిలో సుహృద్భావ, విశ్వాసపూరిత వాతావరణంలో చర్చలు జరిగాయి. ఉభయ దేశాలమధ్య విస్తృత ఒప్పందానికి ఉభయ ప్రతినిధివర్గాలు సంతృప్తిని వ్యక్తంచేశాయి. ద్విపక్ష సంబంధాలను పరిశీలించి, సంతృప్తికర పద్ధతిలో అవి అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారని ఆ ప్రకటన తెలిపింది.

ఉభయదేశాలమధ్య వచ్చే దఫా చర్చలు న్యూఢిల్లీలో జరుగుతాయి. తేదీలను తరువాత నిర్ణయిస్తారు.

టాటా కర్మాగారంలో ఉత్పత్తి తగ్గుదల

బొంబాయి జూలై 7

టాటా ఐరన్ స్టీల్ కంపెనీలో ఈ సంవత్సరం మే నెలతో పోల్చినట్లయితే జూన్ నెలలో ఇనుము, ఉక్కు ఉత్పత్తులు తగ్గిపోయాయి.

అమ్మకానికి అనువైన ఉక్కు ఉత్పత్తి 1,04,000 మెట్రిక్ టన్నులనుండి 95,600 మెట్రిక్ టన్నులకు. ఇనుము ఉత్పత్తి 1,28,000 మెట్రిక్ టన్నులనుండి 1,24 800 మెట్రిక్ టన్నులకు. ఉక్కు దిమ్మల ఉత్పత్తి 1,32 300 మెట్రిక్ టన్నులనుండి 1,29,600 మెట్రిక్ టన్నులకు పడిపోయింది.

తిరుచిరాపల్లి, జూలై 7

ఇక్కడకు సమీపంలోని పుత్తూరులో అగ్నిప్రమాదం సంభవించి 35 దుకాణాలు దగ్ధమైన సందర్భంలో రు. 2.5 లక్షల విలువ గలిగిన కరెన్సీ నోట్లు కాలిపోయాయి.

సైంటిఫిక్ ఇంజనీరింగ్ కార్మిక సమ్మె

హైదరాబాద్, జూలై 8

హైదరాబాద్‌లో సైంటిఫిక్ ఇంజనీరింగ్ హౌస్‌లోని కార్మికులు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఇంజనీరింగ్ వేతన సంఘ సిఫారసుల అమలుకు ఉద్యోగులను వివిధ గ్రేడులుగా సరైన విభజన చేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

నేడిక్కడ ఫ్యాక్టరీగేటువద్ద కార్మికుల సమావేశం జరిగింది. సనత్‌నగర్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. నాగేశ్వరరావు సభనుద్దేశించి ప్రసంగించారు.

మేనేజిమెంటు తన జాప్యం, వత్తిడులను వదలుకొని, సరైన విభజనకు అంగీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన స్పష్టీకరించారు.

జలవిద్యుత్ కార్పొరేషన్
మైసూరు ప్రభుత్వంచే ఏర్పాటు

బెంగుళూరు, జూలై 8

రాష్ట్రంలో జలవిద్యుత్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మైసూరు మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

విద్యుత్ కేంద్రాల నిర్మాణంతోపాటు విద్యుత్ పంపిణీ, జనరేటింగ్ బాధ్యతలను కూడా కార్పొరేషన్ నిర్వహిస్తుంది. దీనికి పెట్టుబడి రు 12 కోట్లు వుంటుంది. కార్పొరేషన్ ప్రాథమిక పెట్టుబడిగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యుత్ బోర్డులు ఒక్కొక్క కోటి రూపాయలను యిస్తాయి

కార్పొరేషన్‌లో పెట్టుబడి పెట్టేందుకు బయటవారిని ఎవరినీ ఆహ్వానించటం లేదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ యం. రాజశేఖరమూర్తి తెలియచేశారు.

విశాలాంధ్ర
(రాజకీయ వారపత్రిక)
★
జూలై 9వ తేదీ సంచిక విశేషాలు
....భూ పోరాటాన్ని జయప్రదం చేయండి
—ప్రదేశ్ కార్యవర్గ తీర్మానం
....మానవత్వాన్ని మంటగలిపే ఆర్.ఎస్.ఎస్. శిక్షణా శిబిరం
....పశ్చిమ బెంగాల్లో భూ పోరాటం
....కేరళలో అచ్యుతమీనన్ ఆదర్శ విధానం
—ఎస్. కె. కృష్ణన్
....మల్లారెడ్డి గేయం-'అవకాశవాణి'
....ముజఫర్ అహమ్మద్ స్వీయచరిత్రపై ఒక సమీక్ష
....ఆర్భాటంచేస్తున్న అటల్‌బిహారి వాజ్‌పేయీ
....పార్టీ నిర్మాణ పటిష్టతను పెంచాలి
....వ్యాఖ్యలు - విమర్శలు
జాతీయ రాజకీయాలు, వార్తలు ఇంకా....ఇంకా...



అనుభవశాలురైన గృహిణులు ఎంచుకొనేది
స్వస్తిక్ 777 బారు
నల్లని బట్టలను మెరిసేలా
శుభ్రముగా ఉతుకుతుంది
సమృద్ధిగా నురుగు నిస్తుంది
తక్కువ ఖర్చులో ఎక్కువ
బట్టలను ఉతుకుతుంది.
రెండు సైజులలో లభిస్తోంది:
సగము లేక పూర్తి బారు
స్వస్తిక్ [illegible] మిల్స్,
బొంబాయి
Shilpi HPMA-26/70 Tel.

రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం.
విజయవాడ....అలంకార్
గుంటూరు......సరస్వతీపిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం...అలంకార్ థియేటర్
నెల్లూరు.........శేష్‌మహల్
కాకినాడ........ మినర్వా టాకీస్
రాజమండ్రి.....కుమారి పిక్చర్ ప్యాలెస్
విజయనగరం.మినర్వా టాకీస్
భీమవరం...... వెంకట్రామా టాకీస్
మచిలీపట్నం..కృష్ణకిషోర్ టాకీస్
ఏలూరు.........గోపాలకృష్ణా టాకీస్
తెనాలి...........రత్నా టాకీస్
గుడివాడ........ లీలామహల్
తణుకు........పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం.వెంకట్రామా థియేటర్
బంగాలు........వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం......మురళీ టాకీస్
అమలాపురం....వెంకటేశ్వర టాకీస్
అనకాపల్లి ప్రమీలామహల్
హైదరాబాద్ వెంకటేశ
సికిందరాబాద్ అంజలి
వరంగల్..........దుర్గాకళామందిర్
ఖమ్మంమెట్టు...అంబే పిక్చర్ ప్యాలెస్
మెహబూబ్‌నగర్.థియేటర్‌నటరాజ్
తిరుపతి.........రామరాజ్ టాకీస్
కర్నూలు.........విక్టరీ టాకీస్
బళ్ళారి.........రాయల్ పిక్చర్ ప్యాలెస్
అనంతపూర్......రఘువీర్ టాకీస్
కడప.............రమేష్ థియేటర్

కృష్ణ సమర్పించు
శ్రీ పద్మాలయ మూవీస్
అగ్నిపరీక్ష
దర్శకత్వం: కె.వరప్రసాదరావు M.A.,
నిర్మాత: జి.ఆదిశేషగిరిరావు
శ్రీఫిలింస్
NVKR

కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

ఆక్రమణదారులపై కేసులుపెట్టి కోర్టులు చుట్టు తిప్పుతూ నిర్బంధ విధానాన్ని ప్రయోగిస్తున్నారు.

అంతేగాక రాష్ట్రములో సాగుకు లాయకైన 6 లక్షల యకరాల బంజర్లకు ముమ్మర కార్యక్రమం క్రింద పట్టాలిచ్చామని చెపుతున్నా వీటిలో అత్యధిక భాగము ఏక్ సాలపట్టాలె. పైగా అనేక సంవత్సరముల నుండి [illegible]సుకుంటున్న అనేక మంది పేదల[illegible] యివ్వలేదు. పట్టాలు ఇ[illegible] యెన్నో పక్షపాత చర్యలు జరిగి[illegible]. బంజరు పంపకానికి నియమించిన అదనపుసిబ్బందిని తీసివేశారు.

బోదంపాడు మొదలైన అనేక ప్రాజెక్టుల క్రిందనున్న బంజరు పంపకముపై యీనాటికి నిషేధము పోలేదు. పైగా ఆ నిషేధాన్ని తొలగించిన నాగార్జునసాగరు ప్రాజెక్టు ప్రాంత భూములకు పట్టాలు యివ్వకూడదనే నిషేధాన్ని తిరిగి ప్రవేశ పెట్టారు. ఇదివిచిత్రంగా దారుణమైన విషయము. ఏవో కుంటిసాకులు చూపి అనేక సంవత్సరాలుగాసాగుచేస్తున్న పేదలకుపట్టాలు నిరాకరిస్తున్నారు.

ప్రభుత్వము అవలంబిస్తున్న ఈభూస్వామ్య అనుకూల విధానాన్ని, వ్యవసాయ కార్మిక, పేదరైతాంగ వ్యతిరేకపద్ధతులను ఈ సమితి తీవ్రంగా ఖండిస్తున్నది.

ప్రభుత్వానికి విజ్ఞప్తి

వెంటనే రాష్ట్రంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించిన భూస్వాములను భూములనుండి వెళ్ళగొట్టి, ఆ భూములను పేదలకు పంపకము చేయాలి. సాగుకు లాయకీగావున్న లక్షల యకరాల ఫారెస్టు బంజర్లను విడగొట్టి పేదలకు పట్టాలు యివ్వాలి. ప్రాజెక్టు ప్రాంతంలోనున్న బంజర్లతో సహా ఇంతవరకు సాగుచేస్తున్న అన్నిరకాల బంజర్లకు ఉచితంగా పట్టాలు యివ్వాలి. దీనికై అదనపు సిబ్బందిని నియమించాలని యీ సమితి కోరుతున్నది.

పట్టణాలలోనూ, పల్లెలలోను పూరిపాకలు కూడా వేసుకోడానికి స్థలాలులేక పేదలు బాధపడుతున్నారు. వీరికి వెంటనే యిండ్ల స్థలాలను కేటాయించాల్సినదిగా ఈ సమితి కోరుతున్నది.

ఫార్సుగా తయారైన భూ సంస్కరణల చట్టం

ఇక రాష్ట్రములో భూ సంస్కరణలు ఒక ఫార్సుగా తయారయ్యాయి. అన్ని రాష్ట్రాలకంటే అధికంగా సీలింగు పరిమితి 324 ఎకరములు నిర్ణయించబడి, అనేక రకాల హాస్యాస్పదమైన మినహాయింపులు యిచ్చారు. ప్రతి ఒక్కడు ఒక కుటుంబంగా నిర్వచించారు. ఆ విధంగా భూసంస్కరణల చట్టము నిరుపయోగంగా తయారైంది. ఆ షరతు కూడా 70 వేల ఎకరాలు పంపకానికి మిగిలిందని ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయి. ఆ భూములు కూడా ఎక్కడున్నాయో ఎవ్వరికీ తెలియదు. వెంటనే ఈ చట్టాన్ని సవరించాలి. మినహాయింపులు తీసివేసి, కుటుంబ నిర్వచనాన్ని సవరించి నిజమైన చట్టాన్ని తయారుచేసి అదనపు భూములను పంచాలి.

భూస్వామ్య వ్యతిరేక: కాంగ్రెసు ప్రభుత్వ భూస్వామ్య అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం సాగనిదే భూసమస్య పరిష్కారము కాదు, వ్యవసాయ కార్మికవర్గము, పేద రైతాంగము, యితర ప్రజాతంత్ర శక్తుల సహకారముతో యీ పోరాటాన్ని సాగించి తీరాలి. రాష్ట్ర వ్యాపితంగా ఈ క్రింది భూపోరాట కార్యక్రమాన్ని సాగించవలసినదిగా వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు యీసమితి విజ్ఞప్తి చేస్తున్నది.

పోరాట కార్యక్రమం

1. వెంటనే రాష్ట్రములోనున్న చెట్టుచేమ లేని సాగుకు లాయకీగావున్న తుప్ప అడవుల (ఫారెస్టు బంజర్లు) ఆక్రమించి సాగులోకి తీసుకరావాలి. భూస్వాములుఅక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ బంజర్లను ఆక్రమించి సాగులోకి తీసుకురావాలి; సాగుకు లాయకీగావున్న యితర ప్రభుత్వ బంజర్లు అన్నీ సాగులోకి తీసుకురావాలి; వర్షాకాలము ప్రారంభమైనది. గాన వెంటనే యీ భూములు సాగులోకి తీసుకొచ్చుటకు పూనుకోవాలి.
2. ఈ భూపోరాటాన్ని బలపరుస్తూ రాష్ట్రవ్యాపితంగా ఆగస్టు 10 న తాలూకా, జిల్లా కేంద్రాలలో పెద్ద ప్రదర్శనలు జరపాలి. వివిధ వర్గాల ప్రజలను సమీకరించి భూ పోరాట ప్రాముఖ్యతను వివరించాలి. ఈ ప్రజాసమీకరణకు యిప్పటి నుండే కార్యక్రమము తీసుకొని పని చేయాలి.
3. ఆగస్టు 10 నుండి భూ ఆక్రమణ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. రాష్ట్రవ్యాపితంగా సాగించడానికి కృషి చేయాలి.
4. ఆగస్టు 15 వ తేదీన అన్ని పట్టణాలలోను పల్లెలలోను యిండ్ల స్థలాలకై ప్రభుత్వ భూముల ఆక్రమణ ఉద్యమము కార్మికవర్గం, వ్యవసాయ కార్మికవర్గం, యితర పేదలు సాగించాలి.

హైద్రాబాద్ నగరంలో నైజాం నవాబుకు సంబంధించిన భూములు. యిండ్ల స్థలాలకై పేదల ఆక్రమణోద్యమాన్ని కూడా ఆగస్టు 15 వ తేదీన ప్రారంభించాలి.

దేశవ్యాపితంగా భూమిపై బిర్లాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉద్యమము సాగుతున్నది. ఆ ఉద్యమములో భాగంగా హైద్రాబాద్ నగరమునకు దగ్గరగానున్న 500 ఎకరాల బంజర్ల ఫారమ్ ఆక్రమణోద్యమం ఆగస్టు 15 వ తేదీన ప్రారంభము కావాలి.

5. అనేక సంవత్సరాలుగా పేదలు సాగుచేసుకుంటున్నలక్షల ఎకరాలలోగల అన్ని రకాల బంజర్లకు, ప్రస్తుతము ఆక్రమించిన వాటికి వెంటనే ఉచితంగా పట్టాలు సాధించడానికి రాష్ట్ర వ్యాపితంగా ప్రభుత్వ ఆఫీసుల ముందుపికెటింగ్ ఉద్యమము 5 రోజులు సాగాలి. ఇది ఆగస్టు ఆఖరున లేదా అక్టోబరు మొదటి వారములో పరిస్థితుల ననుసరించి ప్రారంభము కావాలి.

ప్రజాతంత్ర శక్తులకు విజ్ఞప్తి

ఈ పేదప్రజల న్యాయమైన పోరాటాన్ని, ఈ ప్రజాతంత్రఉద్యమాన్ని వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, ప్రజాసంఘాలు, అన్నీ బలపరచ వలసిందిగా కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. అదే విధంగా కాంగ్రెసులోని ప్రజాతంత్ర వాదులను ఈ ఉద్యమాన్ని బలపరచ వలసిందిగా సమితి కోరుతున్నది.

భూ సమస్య ఏ కొద్దిమందికో సంబంధించినది కాదు. ప్రజలందరి సమస్య. జాతీయ ప్రజాతంత్ర సమస్య. దీనికై సాగే పోరాటాన్ని ప్రజలంతా బలపరచి జయప్రదము చేయగలరని కమ్యూనిస్టుపార్టీ నమ్ముతున్నది. కమ్యూనిస్టుపార్టీ పక్షాలందరు ఈ మహత్తర పోరాటంలో పాల్గొన వలసిందిగా సమితి కోరుతున్నది.

చిట్ టెండరు నోటీసు

No. 9135/B1/70

ఈ దిగువ నుదహరింపబడిన మార్గములలో పాలసేకరణ కేంద్రమునుండి పాలను రవాణా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	మార్గము	రానుపోను దూరము ఒక ట్రిప్పుకు	ట్రిప్పులు
1.	వల్లభాపురం - పెదపాలెం - రామచంద్రపురం - నూతక్కి - రేవేంద్రపాలెం - మంగళగిరి - విజయవాడ	(కి.మీ.) 108	2

టెండరు ఫారములు, షెడ్యూలు, ప్లాంటు మేనేజరు, సంయుక్త పాల సరఫరా పథకము, విజయవాడవారి ఆఫీసులో రూ. 5-15 పై. (అక్షరాలా ఐదు రూపాయిలు పదిహేను పైసలు, మాత్రము) చెల్లించి పొందవలయును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు వానికొరకు చెల్లింపబడిన సొమ్ము ఎట్టి పరిస్థితుల్లోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారములతోపాటు (1) రూ. 1000/- అక్షరాలా వెయ్యి రూపాయలు మాత్రం ప్రభుత్వ ఖజానాలో రెవిన్యూ డిపాజిట్టుక్రింద జమచేసిన చలాను, (2) సాల్వెన్సీ సర్టిఫికెటు, (3) ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టును జతపర్చవలెను.

టెండరులను ఎట్టి కారణములను తెలుపకయే రద్దుచేయుటకుగాని, అమ్ముగడువును అందుకొను గడువును, తెరచుటకు నిర్ణయించిన గడువులనుగాని, మరల పేపరునందు ప్రకటింపకయే పొడిగించుటకు ప్లాంటు మేనేజరు సర్వహక్కులు కలిగియున్నారు.

1. టెండరు ఫారములు అమ్ము గడువు తేదీ 20—7—70
2. సీలువేసిన టెండర్లు అందుకొను గడువు తేదీ 21—7—70
   సా॥ 2 గం॥లవరకు
3. టెండరు తెరచుటకు గడువు తేదీ 21—7—70 సా॥ 3 గం॥లకు

ప్లాంటు మేనేజరు



"ఏమిటిసార్...పేపరు అంత దీక్షగా చదువుతున్నారు!...మళ్ళీ మంత్రులపోర్టుఫోలియోలు మారినాయా?" "లేదు. తలాష్ సినిమా కథ చదువుతున్నా!"
మీ నగరంలోని హిందీ చిత్రాలలోకెల్లా మేటి హిందీ చిత్రం తలాష్.

WANTED

Commission agents to book orders for our pictorial calendars 1971. 40% commission - 150 pictures.

For Free Particulars Write to:
PUSHPAM PROCESS
P B.123 Sivakasi (S.India)

పాలసీ పోయినది

జీవితభీమాకార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(1956 జీవిత భీమా కార్పొరేషన్ చట్టం క్రింద స్థాపితము)
డివిజనల్ ఆఫీసు : మచిలీపట్నం.

శ్రీమతి నాయని రామరత్నంగారి జీవితముపై మేము జారీచేసిన నెం. 1831063 పాలసీ పోయినదని తెలియజేయబడినది. గాన, ఈ ప్రకటన చూచిన 30 రోజుల లోపుగా ఎట్టి ఆక్షేపణలు తెలుపబడనిచో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం.) యర. రామారావు,
డివిజనల్ మేనేజరు.
మచిలీపట్నం ది. 7-7-1970.

జాతీయ అంతర్జాతీయ
సమీక్షలకు
చదవండి!
విశాలాంధ్ర
రాజకీయ వారపత్రిక

2 వ వారం
విజయవాడ-శేష్‌మహల్
విశాఖపట్నం-ప్రభాత్
గుంటూరు-నాజ్‌అప్సర A.C.
రాజమండ్రి-అప్సర
కాకినాడ-వెంకటేశ్వర
BR FILMS బి.ఆర్.ఫిలింస్
ఆద్మీ ఔర్ ఇన్సాన్
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత బి.ఆర్.చోప్రా
దర్శకుడు యష్ చోప్రా
సంగీతం రవి
శ్రీదుర్గా రిలీజ్



(A) పెద్దలకు మాత్రమే!
7 వ వారం
రవిచిత్ర ఫిలింస్ సమర్పించు
పగ సాధిస్తా
నిర్మాత: వై.వి.రావ్ దర్శకత్వం: కె.వి.యస్.కుటుంబరావు
పూర్ణా రిలీజ్



4 వ, వారం
ఫల్గుణా ప్రొడక్షన్స్
జగత్ జెట్టీలు
లక్ష్మీ ఫిలింస్
దర్శకత్వం: K.V.నందనరావు
నిర్మాతలు: P.ఏకామ్రేశ్వరరావు B.A., K.రాఘవ

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటు అండ్ పబ్లిషర్ [illegible] రావు. ఎడిటర్ : వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ.